# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 322 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 15-11-2025 పేజీలు : 12 వెల రూ.3/






## బాలకృష్ణ అనుచరులు హిందూపురం వైసీపీ ఆఫీసును ధ్వంసం చేశారు: జగన్

- హిందూపురం వైసీపీ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన జగన్
- ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణన
- టీడీపీ నేతలు, బాలకృష్ణ అనుచరులు దాడి చేశారని ఆరోపణ
- పోలీసుల నిర్లక్ష్యంపై జగన్ తీవ్ర ఆగ్రహం
- చంద్రబాబు రాజకీయ అజెండా కోసమే పోలీసుల దుర్వినియోగం
- ప్రతిపక్షాల హక్కులను కాపాడలేని ప్రభుత్వానికి నైతిక హక్కు లేదన్న జగన్

వివరాలు 2 లో..

## రాయలసీమకు రేమండ్

# రూ.1,201 కోట్లతో మూడు ప్రాజెక్టులు

- అపారెల్, ఆటో, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులు
- పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన
- 2027 నాటికి పూర్తిచేయాలన్న సీఎం చంద్రబాబు




**విశాఖపట్నం, నవంబరు 15,** రాయలసీమలో రూ. 1,201 కోట్ల పెట్టుబడులతో అపారెల్, ఆటో, ఏరోస్పేస్ రంగాల్లో మూడు ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు రేమండ్ గ్రూపు శనివారం ప్రకటించింది. వీటికి సంబంధించిన పనులకు శనివారం సీఐఐ సదస్సు వేదికపై నుంచి మంత్రి టీజీ భరత్‌తో కలిసి సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాయలసీమకు అనేక రంగాల్లో భారీ ప్రాజెక్టులు తీసుకువస్తున్నామని చెప్పారు. కియా మోటార్స్ ఉందని, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలు నెలకొల్పుతున్నామన్నారు. విమానాల తయారీకి చాలా డిమాండ్ ఉందని, ఆ రంగంలో రేమండ్ పెట్టుబడులు పెట్టడం అభినందనీయమని చెప్పారు. శంకుస్థాపన చేసిన ఈ పరిశ్రమలను 2027 డిసెంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. రేమండ్ గ్రూపు ఇంజనీరింగ్ బిజినెస్ ఎండీ గౌతమ్ మియానీ మాట్లాడుతూ, రాప్తాడులో రూ. 497 కోట్లతో అపారెల్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్, అనంతపురం జిల్లా గుడిపల్లిలో రూ. 441 కోట్లతో ఆటో కాంపోనెంట్ తయారీ కర్మాగారం, అదే జిల్లాలో టేకులోడు వద్ద రూ. 262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా మొత్తం 6,500 మందికి ఉపాధి

మిగతా 2లో



## జూబ్లీహిల్స్‌లో గెలిచిన నవీన్ యాదవ్‌ను వారికి పరిచయం చేశాను

**సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్**

- నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలతో కలిసి అగ్రనేతలను కలిసిన రేవంత్ రెడ్డి
- ఖర్గే, రాహుల్ గాంధీలకు నవీన్ యాదవ్‌ను పరిచయం చేసిన రేవంత్ రెడ్డి
- నవీన్ యాదవ్‌ను అభినందించిన అగ్రనేతలు

2

## రెండు మూడ్రోజుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు.. చర్చలు షురూ..

వివరాలు 2 లో..





## ఈ జాకెట్ ఎక్కడ తయారైంది?...


2

తన ప్రశ్నకు తానే సమాధానం చెప్పిన మంత్రి నారా లోకేశ్

## ముంబై ఇండియన్స్‌ను వీడిన అర్జున్ టెండూల్కర్

లక్నో సూపర్ జెయింట్స్‌కు రూ. 30 లక్షలకు ట్రేడ్

వివరాలు 2 లో..






## రేషన్ కార్డు ఉంటేనే.. ఆదాయ ధ్రువీకరణ పత్రం

- ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల్లో అనర్హులను అడ్డుకోవాలని సర్కార్ నిర్ణయం
- అమల్లోకి వచ్చిన కొత్త విధానం

వివరాలు 2 లో..

## బాలకృష్ణ అనుచరులు హిందూపురం వైసీపీ ఆఫీసును ధ్వంసం చేశారు: జగన్

హిందూపురంలోని వైసీపీ కార్యాలయంపై జరిగిన దాడిని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం తమ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యంపైనే జరిగిన ఒక క్రూరమైన దాడి అని ఆయన అభివర్ణించారు. టీడీపీ నేతలు, బాలకృష్ణ అనుచరులు సాగించిన ఈ దౌర్జన్యం అత్యంత హేయమైన, ఆటవిక చర్య అని మండిపడ్డారు. రాజకీయ పార్టీలే కార్యాలయాలను ధ్వంసం చేయడం, ఫర్నిచర్‌ను పగలగొట్టడం, కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం వంటివి ప్రజాస్వామ్య విలువలు ప్రమాదకర స్థాయిలో పతనమయ్యాయనడానికి నిదర్శనమని జగన్ ట్వీట్ చేశారు.

ఈ దాడి సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత ఆందోళనకరమని జగన్ విమర్శించారు. వారి నిశ్శబ్దం కేవలం నిర్లక్ష్యం కాదని, అది ఒక హెచ్చరిక అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం, రాజకీయ అజెండా కోసం బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారనడానికి ఈ ఘటనే నిలువెత్తు సాక్ష్యమని ఆరోపించారు. పోలీసుల ప్రేక్షకపాత్ర వెనుక ప్రభుత్వ పెద్దల అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు.

హిందూపురంలో టీడీపీ ప్రదర్శించిన ఈ క్రూరత్వం, చంద్రబాబు నాయకత్వం ఏ విధంగా గుంపులను రెచ్చగొడుతుందో, హింసను ఎలా ప్రోత్సహిస్తుందో స్పష్టం చేస్తోందని జగన్ పేర్కొన్నారు. భయం, దౌర్జన్యాలతో రాజకీయ ప్రత్యర్థులను అణచివేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఒక ప్రభుత్వం తన ప్రత్యర్థుల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కూడా కాపాడలేనప్పుడు, ఇక పాలన గురించి మాట్లాడే నైతిక హక్కును పూర్తిగా కోల్పోయినట్టేనని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది కేవలం వైసీపీ కార్యాలయంపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను విశ్వసించే ప్రతి పౌరుడిపై జరిగిన దాడిగా భావిస్తున్నామని జగన్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## రేషన్ కార్డు ఉంటేనే.. ఆదాయ ధ్రువీకరణ పత్రం

**హైదరాబాద్, నవంబరు 15**

విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు పొందాలన్నా.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేయాలన్నా.. ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్‌మెంటును భారీగా అనర్హులు పొందుతున్నారంటూ వస్తున్న ఆరోపణల నేపథ్యంలో.. రాష్ట్ర సర్కార్ చర్యలకు ఉపక్రమించింది. అనర్హులకు అడ్డుకట్ట వేసేందుకు కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఆదాయ ధ్రువీకరణ పత్రం దరఖాస్తుకు రేషన్ కార్డును అనుసంధానించింది. దీంతో రేషన్ కార్డు ఉంటేనే ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఆదాయ ధ్రువీకరణ పత్రం కావాలంటే మీసేవ కేంద్రాల్లో రెండు విధానాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. రేషన్ కార్డుతో ఆధార్ అనుసంధానం ఉన్నందున.. ఆధార్ నెంబరు నమోదు చేసి దరఖాస్తు చేసుకోవడం ఒక విధానం. రేషన్ కార్డు ఉంటే దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబంగా ప్రభుత్వం గుర్తిస్తుంది కాబట్టి.. ఈ విధానంలో దరఖాస్తు చేసిన తర్వాత ఎలాంటి విచారణ లేకుండానే రెవెన్యూ అధికారులు ఆదాయ ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. రేషన్ కార్డులు లేనివారు సైతం దరఖాస్తు చేసే అవకాశం కూడా ఉండేది. ఈ విధానంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలంటే రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణ తప్పనిసరి. అయితే ఇలాంటి దరఖాస్తులు పెద్దఎత్తున వస్తుండటంతో ఎలాంటి విచారణ లేకుండానే ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ముఖ్యంగా రేషన్ కార్డు లేని దరఖాస్తుదారుల నుంచి తహసీల్దార్ కార్యాలయాల్లో రూ.2 వేల నుంచి 3 వేల వరకు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఉపకారవేతనాలు, సంక్షేమ పథకాల్లో అనర్హులు ఇక్కడినుంచే పుట్టుకొస్తున్నారని అధికారవర్గాలు ఇప్పటికే గుర్తించాయి. ఈ నేపథ్యంలో అనర్హులను అడ్డుకోవడానికి కొత్త విధానాన్ని ఎలాక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (మీసేవ) విభాగం మూడు రోజుల నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ ప్రక్రియతో రేషన్ కార్డు లేనివారు ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేస్తే 'మిస్సింగ్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు' అని సందేశం వస్తుంది. ఈ విధానంతో అనర్హులకు అడ్డుకట్ట పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. కొత్తగా రేషన్ కార్డు పొందిన తర్వాతే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

## రాయలసీమకు రేమండ్

# రూ.1,201 కోట్లతో మూడు ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి

లభిస్తుందన్నారు.

క్రూయిజ్‌ను రెగ్యులర్‌గా నడపండి

### కార్డెలియాకు సీఎం చంద్రబాబు సూచన

విశాఖలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ఉందని, ఏడాదికి రెండుసార్లు చెన్నై నుంచి ఇక్కడికి వస్తున్న కార్డెలియా సంస్థకు చెందిన క్రూయిజ్ షిప్‌ను రెగ్యులర్‌గా నడపాలని సీఎం చంద్రబాబు సంస్థ ప్రతినిధులను కోరారు. సీఐఐ సదస్సుకు వచ్చిన వారితో సీఎం చర్చించారు. విశాఖపట్నం-కాకినాడ-భీమునిపట్నం మీదుగా క్రూయిజ్ టూరిజం ప్రారంభించాలని కోరారు. ఈ చర్చల్లో మంత్రి కందుల దుర్గేశ్, ఏపీటీడీసీ ఎండీ, సీఈఓ ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.

### బయో ఫెర్టిలైజర్ యూనిట్లు పెట్టండి

**ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘానీని కోరిన సీఎం**

రాష్ట్రంలో బయో ఫెర్టిలైజర్, బయో స్టిమ్యులెంట్ యూనిట్లు ఏర్పాటుచేయాలని ఇఫ్కో సంస్థ చైర్మన్ దిలీప్ ననూభాయ్ సంఘానీని సీఎం చంద్రబాబు కోరారు. భాగస్వామ్య సదస్సు రెండో రోజు శనివారం ఇఫ్కో చైర్మన్‌తో భేటీ అయ్యి, పలు అంశాలపై చర్చించారు. గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ముందుకురావాలని సీఎం కోరారు. ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చంద్రబాబు వెల్లడించారు.

### 3 ప్రాజెక్టులు.. మూడేళ్లలో పూర్తి

సీఎంతో అట్మాస్ఫియర్ కోర్ దక్షిణాసియా ఎండీ భేటీ

ప్రముఖ గ్లోబల్ హాస్పిటాలిటీ గ్రూపు అట్మాస్పియర్ కోర్ గ్రూపు ఎండీ సలీల్ పాణిగ్రాహి, దక్షిణాసియా ఎండీ సౌవగ్య మహాపాత్రతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్పియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో పూర్తి చేస్తామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. గండికోటలో అడ్వంచర్ రిసార్ట్స్, అరకు, అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు ఆలోచించాలని, బొబ్బిలి, విజయనగరం కోటలను పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయొచ్చనే చెప్పాలని సీఎం వారిని కోరారు. రుషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్పియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి వ్యక్తంచేశారు.

## రెండు మూడ్రోజుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు.. చర్చలు షురూ..

**పాట్నా:** బిహార్‌లో ఎన్డీయే ఘన విజయం సాధించడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియ మరో రెండు మూడు రోజుల్లో లాంఛనంగా ప్రారంభం కానుంది. గెలిచిన ఎమ్మెల్యేలతో పాట్నాలో ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు విడివిడిగా సమావేశమవుతున్నాయి. గెలిచిన ఎమ్మెల్యేలంతా పాట్నా చేరుకోగానే చర్చలు వేగవంతమవుతాయని చెబుతున్నారు.

బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22న తేదీతో ముగియనుంది. దీనికి ముందే 18వ అసెంబ్లీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. తొలుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పిస్తారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరుతారు. ప్రమాణస్వీకారం తేదీ ఖరారుపై చర్చిస్తారు.

### నితీశ్‌ను కలిసిన పాశ్వాన్

బిహార్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్‌ను కూటమి నేత, లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ శనివారం నాడు ఆయన నివాసంలో కలుసుకున్నారు. చారిత్రక విజయం నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను అభినందించినట్టు పాశ్వాన్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 19 స్థానాలను ఎల్‌జేపీ (రామ్‌విలాస్) గెలుచుకుంది. ఈ నేపథ్యంలో నితీశ్‌ను కలవడం ద్వారా పార్టీకి ఉప ముఖ్యమంత్రి పదవిపై పాశ్వాన్ దృష్టిపెట్టినట్టు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు కూడా బిహార్‌లో నితీశ్, కేంద్రంలో మోదీ అంటూ ప్రచారం సాగించిన ఎన్డీయే అధికారికంగా నితీశ్‌ను సీఎంగా ప్రకటించాల్సి ఉంది.

## ఈ జాకెట్ ఎక్కడ తయారైంది?...

### తన ప్రశ్నకు తానే సమాధానం చెప్పిన మంత్రి నారా లోకేశ్

### తూర్పు గోదావరి జిల్లా పులగుర్తలో తయారైందని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. తాను ధరించిన ఒక కొత్త జాకెట్‌కు సంబంధించి నెటిజన్లకు ఒక ప్రశ్న సంధించి, చివరికి ఆ ప్రశ్నకు తానే సమాధానం చెప్పి అందరి దృష్టినీ ఆకర్షించారు. ఈ సంఘటన ద్వారా ఆయన ఏపీ చేనేత వస్త్రాలకు వినూత్నంగా ప్రచారం కల్పించారు.వివరాల్లోకి వెళితే, విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు 2025లో పాల్గొన్న సందర్భంగా లోకేశ్ ఒక ప్రత్యేకమైన జాకెట్ ధరించారు. ఆ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ, "నా కొత్త జాకెట్ ఎలా ఉంది? ఇది దేనితో తయారు చేశారో ఊహించగలరా? సరైన సమాధానం చెప్పిన వారికి సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఉంటుంది" అంటూ చ%+బవంరాూఅఎౖఔఅ% హ్యాష్‌ట్యాగ్‌తో ఒక పోస్ట్ పెట్టారు. దీనిపై నెటిజన్ల నుంచి రకరకాల సమాధానాలు వచ్చాయి.అయితే, ఆ తర్వాత కొద్దిసేపటికే లోకేశ్ మరో పోస్ట్ చేశారు. ఈసారి సర్‌ప్రైజ్ బహుమతి ఎవరికీ దక్కలేదని పేర్కొన్నారు. ఆ జాకెట్ మిలాన్ లేదా ముంబైలో తయారైంది కాదని, తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, పులగుర్త అనే ఒక చిన్న గ్రామంలో స్థానిక కళాకారులు చేతితో నేసినదని వెల్లడించారు. స్థానిక ఖాదీ, మల్ వస్త్రాల కలయికతో దీన్ని రూపొందించారని వివరించారు. ఈ పోస్ట్ ద్వారా చ%+శీూశీఝశ్రీ, చాూఅఎష్ట్రతీఝఝఅఎశ్రీశీఎం% అంటూ స్థానిక ఉత్పత్తుల గొప్పతనాన్ని చాటిచెప్పారు.

## ముంబై ఇండియన్స్‌ను వీడిన అర్జున్ టెండూల్కర్

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు, యువ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్‌లో మరో జట్టుతో తన ప్రయాణాన్ని ప్రారంభించనున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు జరిగిన ట్రేడింగ్‌లో అతడిని ముంబై ఇండియన్స్ (ఎమ్‌ఐ)... లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్‌జీ)కు బదిలీ చేసింది. ఈ ట్రేడ్ అర్జున్ ప్రస్తుత ధర అయిన రూ. 30 లక్షలకే జరిగింది.

2021 నుంచి ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్న అర్జున్, 2023లో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడి 3 వికెట్లు పడగొట్టాడు. జట్టును వీడుతున్న సందర్భంగా అర్జున్ సోషల్ మీడియాలో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. "ఈ జ్ఞాపకాలకు ధన్యవాదాలు. ముంబై జట్టులో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను. త్వరలోనే లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నాడు.

## జూబ్లీహిల్స్‌లో గెలిచిన నవీన్ యాదవ్‌ను వారికి పరిచయం చేశాను రేవంత్ రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 15**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నవీన్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి పరిచయం చేసినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలతో కలిసి రాహుల్ గాంధీని కలిశారు. అనంతరం ఆయన 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని ట్వీట్ చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో ఢిల్లీలో రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్‌ను రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. రాహుల్ గాంధీని కలిసిన అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా కలిసినట్లు రేవంత్ రెడ్డి మరో ట్వీట్‌లో వెల్లడించారు.

ఖర్గేను, రాహుల్ గాంధీని కలిసిన సమయంలో నవీన్ యాదవ్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, ఖర్గేలు ఉప ఎన్నికలో విజయం సాధించిన నవీన్ యాదవ్‌ను అభినందించారు.

## బోసురెడ్డి నగర్‌లో నూతన గృహ ప్రవేశ వేడుక ముఖ్య అతిథిగా హాజరైన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ పార్వతమ్మ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

స్థానిక ఎన్టీఆర్ కాలనీ పరిధిలోని బోసురెడ్డి నగర్‌లో శనివారం నూతన గృహ ప్రవేశ కార్యక్రమం వేడుకగా జరిగింది. రమేష్, రమాదేవి దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, నూతన గృహ ప్రవేశం చేసిన దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్‌తో పాటు క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి, 37వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర కూడా పాల్గొన్నారు.

## స్వామి నాయక్ కూతురు వివాహానికి హాజరైన ఎన్ఎండి ఫయాజ్.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో:

కర్నూల్ బళ్లారి చౌరస్తా దగ్గర ఉన్న కేశవ గ్రాండ్ కల్యాణ మండపం నందు జరిగిన నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డుమావత్ స్వామి నాయక్ కూతురు యశోద బాయి వివాహానికి హాజరై నూతన వధూవరులైన యశోద బాయి , సురేంద్ర నాయక్ లను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , షబ్బీర్ , అక్బర్ ,కాంట్రాక్టర్ రవి , ఈశ్వర్ , కార్పొరేషన్ డైరెక్టర్లు మునియార్ ఖలీల్ , ఉప్పరి సురేష్ కుమార్ , క్లస్టర్ కామిని మల్లికార్జున , చిన్నంశెట్టి శ్రీనివాసులు , అస్మద్దీన్ , అజ్మీర్ , శ్రీకాంత్ , జైలాన్ , బుగ్గ రాముడు , షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా) , రంగ ప్రసాద్ ,లాయర్ బాబు , ప్రసాద్ రెడ్డి , పుసులూరు పుల్లయ్య , గిరి, చాంద్ రెబల్ , ఇమ్రాన్ , హలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర'

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శనివారం 'స్వర్ణాంధ్ర % స్వచ్ఛ్ ఆంధ్ర' కార్యక్రమం జరిగింది. సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు నేతృత్వంలో వైద్యులు, సిబ్బంది పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేసి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ చెట్లు నాటాలని, బహిరంగ మలవిసర్జన మానుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రులలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. స్వచ్ఛమైన నీరు, వృక్షారోపణ దీర్ఘకాలిక ఆరోగ్య పెట్టుబడులని అన్నారు.

ఈ కార్యక్రమంలో డా. పద్మజ, డా. వెంకటరమణ, సింధు సుబ్రహ్మణ్యం, సావిత్రిబాయి, వైద్య, నర్సింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# వేటాడారో! వెంటాడుతాం

### జంతువధ కేసులో ముద్దాయిల అరెస్టు ముమ్మరంగా తనిఖీలు అవగాహన సదస్సులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 15 :

అటవీ సంపదను పరిరక్షించడంలో అటవీ శాఖ యంత్రాంగం నడుం బిగించింది. వన్యప్రాణులను వేటాడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని కంకణం కట్టుకుంది. ఈ విషయంలో ఎంతటి వారైనా సరే వదిలే ప్రసక్తి లేదంటూ కఠినంగా హెచ్చరికలు సైతం అటవీశాఖ జారీ చేస్తూ ఉంది. ఫారెస్ట్ కన్సర్వేటర్, ఫీల్డ్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ అనురాగమీన ఆదేశాల మేరకు రాత్రి పూట అటవీశాఖ అధికారులు ముమ్మరంగా తనిఖీలను నిర్వహిస్తూ ఉన్నారు. అనుమానిత వాహనాలను ఆపి వ్యక్తులను సైతం సోదా చేస్తున్నారు. వన్యప్రాణులను వేటాడిన వ్యక్తులను అటవిశాఖ అధికారులు శనివారం నాడు అరెస్టు చేసి జంతువులను వేటాడే వ్యక్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఈర్ణ పాడు గ్రామానికి చెందిన కల్లూరి వెంకటరమణ కల్లూరి శ్రీనివాసులు కలడి ఈశ్వరయ్య అను వ్యక్తులను అడవిపందిని వేటాడిన కేసులో అటవీశాఖ అధికారులు అరెస్టు చేశారు గత నెల 26 తేదీన ముద్దాయిలు అడివి పందిని వేటాడి పారిపోయారని ఈ కేసులోని నిందితులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా,గుడి గుండం శిక్షణ ఆఫీసర్ రామకృష్ణ, మొబైల్ పార్టీ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగేంద్రయ్య,బీట్ ఆఫీసర్ పరమేశ్వరి ముద్దాయిలను అరెస్టు చేశారు. వీరితోపాటు ఓంకారం సౌత్ బీట్లో సైకిళ్లపై తరలిస్తున్న వెదురు సంపదను స్వాధీనం చేసుకున్నారు. ఓంకారం లో షాపు యజమానులతో అధికారులు చర్చించి ప్లాస్టిక్



నిషేధం విషయంలో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వన్యప్రాణులను వేటాడిన వాటి మాంసం కొనడం అమ్మడం చేసిన అటవీ వన్యప్రాణుల చట్టం 1972 ప్రకారం నేరమని హెచ్చరిస్తున్నారు వన్యప్రాణులను వేటాడిన వారికి ఏడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని పేర్కొంటున్నారు వన్యప్రాణులను వేటాడిన వ్యక్తులను గుర్తించి సమాచారం అందజేస్తే వారికి తగిన పారితోషికంతో పాటు సమాచారం అందించిన వారి పేర్లను రహస్యంగా ఉంచుతామన్నారు. అటవీ సంపదను కాపాడే విషయంలో ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందుకోసం గ్రామాలలో సదస్సులు నిర్వహించి అటవీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఓంకారం గాలి చెన్నయ్యపాలెం నారపురెడ్డి కుంట సెక్షన్లలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా ఆధ్వర్యంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు, ఖాసీం నాయక్, లతోపాటు బీట్ ఆఫీసర్లు గ్రామాలలో సమావేశాలు నిర్వహించి అటవీ చట్టాలను గురించి ప్రజలకు వివరించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించి అడవుల నరికివేత ను నియంత్రించడానికి అటవీ





ప్రాంతాలను అటవీ ఇతర ప్రయోజనాల కోసం మళ్ళించకుండా నిరోధించడానికి అటవీ సంరక్షణ చట్టం 1980 ఏర్పడిందని తెలియజేస్తున్నారు ఈ చట్టం ప్రకారం అటవీ భూమిని ఇతర ప్రయోజనాల కొరకు ఉపయోగించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఇం దుకుగాను అటవీశాఖ అధికారులకు నిర్దిష్టమైన అధికారులను ఇచ్చిందని ప్రజలకు తెలియజేస్తున్నారు. అటవీ సంపదను కొల్లగొట్టినా, వన్యప్రాణులను వేటాడినా చట్టాలను కఠిన తరం చేసి కఠినంగా శిక్షిస్తామని అటవీశాఖ హెచ్చరిస్తూ ఉంది. వన్యప్రానులను వేటాడారో! ఖబర్దార్! అంటూ కూడా అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూ ఉన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి.

### బ్రిటిష్ వారిపై పోరాడి గిరిజన ఉద్యమానికి నాయకత్వం వహించిన భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తి ప్రదాత జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా, ఆలూరి సీతారామరాజు, గామ్ గంటందొర, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, బోనంగి పండు పడాల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గాం మల్లు దొర తదితర గిరిజన నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...1875 నవంబర్ 15న రాంచీ సమీపంలోని ఉలిహట్ గ్రామంలో జన్మించిన



భగవాన్ బిర్సా ముండా బ్రిటిషర్లు అన్యాయంగా విధించినపన్నుల రద్దు కోసం గిరిజనులను ఏకం చేసి అపూర్వమైన విప్లవ పోరాటం నడిపారని పేర్కొన్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే ఆయన చేసిన పోరాటం నేటికీ కోటానుకోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. స్వార్థం లేకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను మనం అనుసరించాలన్నారు. కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ నిస్వార్థ సేవ చేయాలి. చిన్న సహాయం చేసినా ప్రజలు ఎంతో పెద్దగా భావించే గుణం ఈ ప్రాంతపు ప్రజల్లో ఉందని అన్నారు. వివాదాలు, కక్షలు, సామాజిక విభేదాలు నుండి బయటపడాలంటే విద్యే



మార్గం. చదువుతోనే ప్రాంతం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. యువత చదువుతో ఎదగాలని, సమాజానికి ఉపయోగకరంగా మారాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు కైలాష్ నాయక్, యోగేష్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు చంద్రప్ప, ఎరుకల పోరాట సమితి సభ్యులు ఎరుకల రాజు, ఎస్టిఎఫ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ రాము నాయక్, మద్దిలేటి, అడ్వకేట్ బాలస్వామి, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కుషాల్ అన్న , సిబ్బంది మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీసుల మధ్య కోఆర్డినేషన్ పై రివ్యూ మీటింగ్ ఏర్పాటు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.:

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోని రామక్రిష్ణ పి జీ కళాశాల మీటింగ్ హాల్ నందు కర్నూలు ,నంద్యాల జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీసు అదికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సి సరళాదేవి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం క్రిమినల్ కేసులలో పోలీస్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ల మధ్య కోఆర్డినేషన్ ఎలా ఉండాలి అనే అంశంపై చర్చ జరిగింది.

ఒక వ్యక్తి నేరం చేసినప్పుడు సదరు వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు కోర్టులో హాజరుపరచుటకు ముందు పోలీస్ అధికారులు నిర్వహించవలసిన



విధివిధానాల గురించి కోర్టు వారు వివరించడం జరిగింది. దర్యాప్తు అధికారి నేరం చేసిన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవడంలో ముఖ్యపాత్ర పోషించాలని, కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించాలని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సి సరళాదేవి తోపాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్, డోన్ డిఎస్పి శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్



ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు మరియు మహేశ్వరి , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోతీలాల్ , స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు సి వి శ్రీనివాసులు , వై శ్రీహరి , %×××ాణజీ% అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద్యాల నాగ రాజశేఖర్ రెడ్డి , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివప్రసాదరావు , కర్నూలు, నంద్యాల జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు నంద్యాల జిల్లా పోలీసు అదికారులు పాల్గొన్నారు.

## సీఐ సతీష్ కుమార్ మృతిపై సిబిఐ విచారణ జరిపి దోషులను శిక్షించాలి.

**జాతీయ బిసి సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు చింతకుంట గురుమూర్తి.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

సీఐ సతీష్ కుమార్ ది అనుమానస్పద మృతి కాదని హత్యానని, మృతి పై కూటమి ప్రభుత్వం సిబిఐ కి అప్పగించి హత్య చేసిన నిందితులను శిక్షించి మృతుని కుటుంబనికి న్యాయం చేయాలని అయన కోరారు.

రాష్ట్రంలోని శాలివాహన సంఘాలు మరియు బిసి సంఘాల నేతలు సతీష్ మృతిపై ఆవేదనతో ఉన్నారని తెలిపారు . ఒక కేసులో సాక్షిగా ఉన్న సతీష్ కు భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం కూడా వైఫల్యం చెందిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు గురైన సతీష్ ఒక సామాన్యమైన వ్యక్తి, ఒక మామూలు మనిషి కాదని ఒక పోలీస్ అధికారి అని ఈ హత్యతో రాష్ట్రంలోని పోలీసులు కూడ అభద్రత భావంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సతీష్ కుమార్ హత్యపై నిగ్గు తేల్చాలని ఆయన కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా శాలివాహన సోదర, సోదరీమణులు ఉద్యమానికి సిద్ధపడతాయని, కలిసి వచ్చే బీసీ కుల సంఘాలు ప్రజాసంఘాలను కలుపుకొని సతీష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు . రాష్ట ప్రభుత్వం వెంటనే ఈ కేసు దర్యాప్తును కేంద్ర ప్రభుత్వం నికి పంపించాలని, సీబీఐ కేసు విచారణ చేపట్టాలని, అక్కడనే న్యాయం జరుగుతుందని తెలియజేసారు.

## పిటిషన్లను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 15 :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సంబంధించి తిరస్కరించిన దరఖాస్తులను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీశైలం, ప్రజా సమస్యల పరిష్కార వేదిక నోడల్ ఆఫీసర్ ప్రేమంత కుమార్ పరిశీలించారు. శనివారం బండి ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయాన్ని నోడల్ ఆఫీసర్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సంబంధించి తిరస్కరించిన దరఖాస్తులను పరిశీలించి, తిరస్కరణలు సంబంధిత చట్టాలు/ నిబంధనల ప్రకారం సరైన విధానంలో జరిగాయా లేదా అన్న విషయాలను ధ్రువీకరించారు. జారీచేసిన ఎండార్స్మెంట్లను పరిశీలించి గ్రామ రెవెన్యూ అధికారులతో మాట్లాడారు భూ వివాదాలు వంటి పిటీషన్లలో తప్పనిసరిగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్, నోటీసులు జారీ, తనిఖీలను నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు బి నరసింహుడు గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వే యర్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.





**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పారిశుద్ధ్య చర్యలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొన్నారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభ్యున్నతికి, అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆమె గుర్తుచేశారు.

డీఆర్ఓ రాము నాయక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి శుభ్రత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ తో పాటు జెసి, అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# పరిశుభ్రమైన సమాజం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం

**వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పరిశుభ్రమైన సమాజం %-% ఆరోగ్యవంతమైన సమాజానికి దారితీస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు..

శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ పంచాయతీలో "వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీ లో కలెక్టర్ పాల్గొని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో మొక్కలు నాటారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 3 వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.. అందులో భాగంగానే ఈరోజు వ్యక్తిగత మరియు సమాజ పరిశుభద్రత అనే థీమ్ తో కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు... స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి, ప్లాస్టిక్ వాడకం ఎలా తగ్గించాలి, నీటిని, నీటి వనరులను ఎలా వాడుకోవాలి, నీటి వనరులను ఎంత పరిశుభ్రంగా ఉంచాలనే దాని మీద కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు.. అదే విధంగా ఈరోజు కార్యక్రమంలో వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత గురించి కూడా మాట్లాడుకోవడం జరుగుతుందన్నారు.. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రతను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు... ప్రతి రోజు 2 సార్లు స్నానం చేయాలన్నారు.. వారానికి ఒకసారి గోర్లను కట్ చేసుకోవాలన్నారు.. తినే ముందు, తిన్న తర్వాత ఖచ్చితంగా హ్యాండ్ వాష్ చేసుకోవాలన్నారు.. మొదటి నుంచి అలవాట్లు నేర్పిస్తే ఖచ్చితంగా జీవితాంతం ఇలాంటి అలవాట్లు పాటిస్తారని కలెక్టర్ తల్లి తండ్రులకు సూచించారు...



ప్రభుత్వ సహాయంతో టాయిలెట్స్ నిర్మిస్తున్నామని, అయితే వాటిని కట్టెలు, కోళ్లు ఉంచడానికి ఉపయోగిస్తున్నారన్నారు... మహిళలు రాత్రిపూట టాయిలెట్ అవసరమైనప్పుడు బయటికి వెళ్లిన సమయంలో కుక్కలు కరవడం, లేకపోతే పాములు కరవడం లేకపోతే ఇంకేదైనా ఇబ్బంది ఎదుర్కోవడం లాంటివి జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం అలాంటి సమస్యలు తలెత్తకుండా టాయిలెట్స్ నిర్మాణం చేసి ఇస్తున్నారని, కాబట్టి ప్రజలు టాయిలెట్ లను ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు.... మలవిసర్జన బయట చేస్తే మట్టిని, నీటిని రెండిటిని కలుషితం చేసినవారు అవుతారన్నారు.. దానివల్ల ఎన్నో రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మనం ఇప్పటికే చాలావరకు మట్టిని, నీటిని, గాలిని కాలుష్యం చేసినందుకు గాను ప్రతి 10 మందిలో 5 మందికి క్యాన్సర్ ఉంటుందన్నారు... రాబోయే తరం పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కన్నా ముఖ్యంగా మట్టిని, నేలని, గాలిని, నీటిని సంరక్షించుకొని వారికి ఇవ్వాలన్నారు..అందుకు గాను మనం ప్లాస్టిక్ వ్యర్థాల్ని జాగ్రత్తగా తడి, పొడి చెత్తగా వేరు చేసుకొని శానిటేషన్ వర్కర్స్ కి ఇవ్వాలన్నారు.. ఇంటి బయట చెత్త పడేయకుండా ప్రతి రోజు డోర్ టు డోర్ కలెక్షన్ కోసం వచ్చే సిబ్బందికి చెత్తను ఇవ్వాలన్నారు..

ఈ ప్రాంతంలో కొంచెం నీరు ఉన్నా కూడా వరి పండిస్తున్నారని, వరి పంట ఎక్కువ నీటిని వినియోగించుకుంటుంది కాబట్టి ఉన్న నీటిని మనం జాగ్రత్తగా వాడుకోవాలంటే వరి పంట కాకుండా, కందులు, శనగలు, ఆముదం లాంటి పంటలను పండించినట్లయితే తక్కువ నీటిని వాడడంతో పాటు మంచి పంటను పండించుకోగలుగుతామని, మంచి ధర కూడా ఆ పంటలకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్, యూరియా లాంటివి కూడా ఇక్కడ ఎక్కువగా వాడుతున్నారని వాటి ద్వారా కూడా మన మట్టి కలుషితం అవుతుందన్నారు... ఎక్కడైతే నీటి వసతులు బాగా ఉన్నాయో అక్కడ పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్, యూరియా లాంటివి ఎక్కువగా వినియోగించకుండా ఆర్గానిక్ ఫార్మింగ్ చేయాలన్నారు.. పూర్తిగా రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేసినట్లైతే దిగుబడి బాగా వస్తుందని, ఆ పంటకు ధర బాగా వస్తుందని, అలాగే దాని సెల్ఫ్ లైఫ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి పంట కూడా పాడవకుండా ఉంటుందన్నారు.. ప్రకృతి వ్యవసాయం కొరకు 4 వేలు పెట్టుబడి పెడితే 60 వేల నుండి 70 వేల రూపాయల వరకు లాభం వచ్చే అవకాశం ఉందన్నారు.. అంతే కాకుండా రైతులు ఒక పంట వేసి దాని మీదే ఆధారపడి ఉండకుండా రెండు, మూడు పంటలు వేసినట్లయితే ఒక పంటకు నష్టం వచ్చినా, ఇంకో పంటకు లాభం వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. అదే విధంగా ఇక్కడ గొర్రెలు ఎక్కువ పెంచుకుంటూ ఉన్నారని, ఆవులను కూడా పెంచుకోవాలని, ఆదాయం మరింత వచ్చే అవకాశం ఉంటుందన్నారు..

కర్నూలు జిల్లాలో అక్షరాస్యత 56 శాతం మాత్రమే ఉందన్నారు. ఇక్కడ కొంతమంది వలసలు వెళ్ళిపోతున్నారని, వలసలు వెళ్ళే సమయంలో పిల్లల్ని కూడా వారితో తీసుకొని వెళ్ళిపోతున్నారని, ఆ విధంగా చేయడం ద్వారా





పిల్లలు కూడా భవిష్యత్తులో కూలి పనులకు వెళ్ళే పరిస్థితి చేసే వారవుతారన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు చదువుకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సీజనల్ హాస్టల్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వలసలకు వెళ్ళే సమయంలో పిల్లలను మీతో పాటు తీసుకొని వెళ్లకుండా వారిని సీజనల్ హాస్టల్ లో చేర్పించి వారి విద్యకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా చూడాలన్నారు.. విద్య అనేది చాలా ముఖ్యం అని, ఎన్ని సమస్యలు వచ్చినా పిల్లల్ని చదివించాలని కలెక్టర్ హాజరైన తల్లి తండ్రులను కోరారు.. అదే విధంగా ఆడపిల్లలకు 10వ క్లాసు అవగానే పెళ్లిళ్లు చేస్తున్నారని, చిన్నప్పుడే పెళ్లిళ్లు చేస్తే ఆరోగ్యపరంగా చాలా సమస్యలు ఎదురుకోవాల్సి వస్తుందని, టీనేజ్ ప్రెగ్నెన్సీ రావడం ద్వారా తల్లి కూడా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు.. అమ్మాయి 18 ఏళ్లు వయసు వచ్చిన తర్వాతే పెళ్లి చేయాలన్నారు.. అమ్మాయిలని, అబ్బాయిల్ని చదివించాలని వాళ్ళకు యుక్త వయస్సు వచ్చిన తర్వాతే పెళ్లి చేయాలన్నారు.. పిల్లల ఆరోగ్యం చాలా చాలా ముఖ్యమని, వారు మంచి ఆహారం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తరపునుంచి మిడ్ డే మీల్స్ కూడా ఇస్తున్నామన్నారు... పిల్లలకు ఏది మంచి ఏది చెడు అని చేయడంలో పేరెంట్స్ పాత్ర చాలా ఎక్కువ ఉంటుందన్నారు.. పిల్లల జీవితం తీర్చిదిద్దడానికి దిశగా అడుగులు వేసి అందరిని కూడా చదివించాలని కలెక్టర్ కోరారు..

అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందచేయాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు..

కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, ఎంపిడిఓ నాగ అనసూయ , తహసిల్దార్ విద్యా సాగర్, డీ ఎల్ డి ఓ రమణ రెడ్డి, సర్పంచ్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు..

# పారిశుద్ధ్యం పై స్పెషల్ ఆఫీసర్ అసంతృప్తి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 15 :**

బండి ఆత్మకూరు మండలంలోని పారిశుద్ధ్య పనులపై స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మండలంలో జరుగుతున్న కార్యక్రమం పై స్పెషల్ ఆఫీసర్ పరిశీలించినట్లుగా తెలుస్తోంది. మండలంలో పారిశుధ్య పనుల నిర్వహణపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఈ విషయంపై దృష్టి సారించడం లేదని ఎంపీడీవో గాయత్రి పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని స్పెషల్ ఆఫీసర్ హెచ్చరించినట్లుగా సమాచారం. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మూడో శనివారం నాడు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రత్యేకించి సామూహిక పరిశుభ్రత బహిరంగ మలవిసర్జన మూత విసర్జన సామాజిక ఆరోగ్యం కోసం మంచి పారిశుద్ధ్య పనులను ప్రోత్సహించడం తోపాటు సక్రమంగా నిర్వహించడం కోసం ఇందుకు మండల స్థాయిలో పనిచేస్తున్న అధికారులను గ్రామస్థాయి పర్యవేక్షకులుగా నియమించారు. పర్యవేక్షక అధికారులుగా ఎంపీడీవో,ఎంఆర్ఓ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్లు, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ అధికారులు,ట్రాన్స్కో




అధికారులు హౌసింగ్ జాతీయ ఉపాధి హామీ పథకం, అంగన్వాడి, టెక్నికల్ అసిస్టెంట్లను గ్రామాలలో పర్యవేక్షకులుగా నియమించారు. ప్రత్యేకించి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో జరగాల్సి ఉంది. కొంతమంది గ్రామ కార్యదర్శులు కూడా ఈ విషయంలో అలసత్వం వ్యవహరిస్తున్నారు. చాలా గ్రామాలలో పర్యవేక్షణ అధికారులు కార్యక్రమాలకు డుమ్మా కొడుతున్నారు. వచ్చిన వారంతా ఫోటోలకే పరిమితమైతున్నారు. కొద్ది క్షణాల్లోనే కార్యక్రమం మమ అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ఎర్రగుంట్ల పర్యవేక్షకులుగా ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ ను నియమించినప్పటికీ ఒకరోజు కూడా గ్రామానికి హాజరైన పాపాన పోలేదు. గ్రామాలలో ఎక్కడ చూసినా కానీ చూసిన చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయని స్పెషల్ ఆఫీసర్ విచారణ వ్యక్తం చేశారు. వచ్చే శనివారం నాడు పారిశుద్ధ నిర్వహణపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తానని స్పెషల్ ఆఫీసర్ పేర్కొన్నారు. అనంతరం బండి ఆత్మకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా సాధన పోరు కోసం విద్యార్థి సంఘాలు ముమ్మర ప్రచారం



జిల్లా సాధన ఐక్యవేదిక విద్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 15**

ఆదోని జిల్లా పోరు కోసం విద్యార్థి సంఘాల నాయకుల ప్రచారం.

ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక తరపున నేడు ఆదోని పట్టణంలోని వివిధ కళాశాలల్లో విద్యార్థులకు ఆదోని జిల్లా సాధన అవసరం, ఆదోని ప్రాంత వెనుకబాటుదనం గురించి నాయకులు వివరించారు. ఆదోని జిల్లా సాధన కరపత్రాలు పంచారు. కార్యక్రమానికి విద్యార్థుల తరపు నుండి విశేష స్పందన లభించటం ఆదోని జల్లా కోసం యువతలో ఉన్న మద్దతు తెలుస్తోంది.విద్యార్థి సంఘాల నాయకులు బాలు డి ఎస్ ఎఫ్ పార్టీ నాయకులు, శివ పి డి ఎస్ ఓ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పీఠాదీపతి గురువు ను కలిసిన ఉమాపతి నాయుడు



-ఢిల్లీ పీఠాధిపతి సయ్యద్ మహమ్మద్ నిజామి కి ఘన సన్మానం.

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 15:**

శుక్రవారం సాయంత్రం ఆదోని కి వచ్చిన ఢిల్లీ ప్రసిద్ధి గాంచిన హాజ్రత్ నిజాముద్దీన్ దర్గా పీఠాధి పతి అయినా సయ్యద్ మొహమ్మద్ నిజామి ని దర్శించుకొని గురువు ఆశీర్వాదం తీసుకున్న టి. డి. పి. సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు,గురువు ప్రత్యేకంగా దువా చేసి భవిష్యత్తు లో రాజకీయంగా మంచి అవకాశాలు రావాలని మరియు ఆదోని పట్టణ అన్ని వర్గాల ప్రజల కోసం, అభివృద్ధి కోసం పాటుపడాలని ప్రజల సేవ చెయ్యాలని ఆశీర్వాదాం ఇవ్వడం జరిగింది. ఇందులో పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు

కె. యం. డి. అల్తాఫ్ హుస్సేన్, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ బాషా, సీనియర్ నాయకులు రంగన్న, జాఫర్ సాదిక్,కృష్ణారెడ్డి, వెంకటప్ప,మరియు ముస్లిమ్స్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా అసిస్టెంట్ కమిషనర్ రఘురామిరెడ్డి




**పాణ్యం నవంబర్ 15 పల్లె వెలుగు:**

మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను నంద్యాల జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ రఘురామిరెడ్డి శనివారం సందర్శించి పరిశీలించారు.స్థానిక గవర్నమెంట్ హై స్కూల్, విజయనికేతన్ హైస్ స్కూల్, బలపనూరు జిల్లా పరిషత్ హై స్కూల్,ఏపీ టీడబ్ల్యూఆర్ఎస్ హై స్కూల్,ఎంజెపిఏపిబిసి హై స్కూల్ నెరవాడ సెంటర్లలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే సదుపాయాలను సమీక్షించారు.ఏవైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే త్వరగా కంప్లీట్ చేసుకోవాలని రఘురామిరెడ్డి తెలిపారు. పాణ్యం మండలం నుండి 1266 మంది విద్యార్థులు జరగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.పిల్లల్లో ఉన్న ఇతర అలవాట్లను వదిలించుకుని పూర్తిగా పరీక్షలపై దృష్టి పెట్టేలా వారికి మార్గదర్శనం ఇవ్వాలని,కనీసం 90 శాతం పాస్ పర్సంటేజ్ సాధించేలా శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శాంతిరామ్‌లో మెదడుకు 'పిన్-హోల్' సర్జరీ.

**కోత, కుట్లు లేకుండానేం ప్రాణాపాయం నుంచి రక్షణ.**
**అత్యంత సంక్లిష్టమైన 'బ్రెయిన్ అన్యూరిజం' రక్తస్రావానికి ఆధునిక చికిత్స.**
**శాంతిరం డాక్టర్ల నవీన్ కుమార్, శివరాం రెడ్డి పర్యవేక్షణలో అద్భుత విజయం**






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెదడుకు అత్యధికమైన శాస్త్ర చికిత్స ద్వారా పిన్ హెూల్ సర్జరీ చేసి 63 సంవత్సరాల వ్యక్తికి నిండు ప్రాణాన్ని శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు,

శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యులు, అత్యంత సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను 'పిన్-హెూల్' పద్ధతిలో, అంటే కోత. కుట్లు, మచ్చ లేకుండా నిర్వహించి, ఒక 63 ఏళ్ల వ్యక్తికి ప్రాణదానం చేశారు.

వివరాల్లోకి వెళితే, 63 సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి, 'బ్రెయిన్ అన్యూరిజం' (మెదడులోని రక్తనాళం ఉబ్బి పగలడం) కారణంగా తీవ్రమైన రక్తస్రావంతో, ప్రాణాపాయ స్థితిలో శాంతిరామ్ హాస్పిటల్ ఎమర్జెన్సీకి వచ్చారు. ఇలాంటి కేసులలో ప్రతి నిమిషం అమూల్యమైనది. వెంటనే శాంతిరాం హాస్పిటల్ డాక్టర్లు స్పందించిన హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ గోడా, న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివరామరెడ్డి, నేతృత్వంలోని బృందం, పరిస్థితిని సమీక్షించింది.

సాధారణంగా ఇలాంటి సందర్భాలలో, ఓపెన్ బ్రెయిన్ సర్జరీ (పుర్రెను తెరిచి) చేస్తారు, ఇది అత్యంత క్లిష్టమైనది మరియు రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ, శాంతిరామ్ వైద్య బృందం అత్యాధునిక 'ఎండోవాస్కులర్ కాయిల్ ఎంబోలైజేషన్' పద్ధతిని ఎంచుకుంది.ఈ విధానంలో, ఎటువంటి కోత లేకుండా, కేవలం తొడ భాగం నుంచి రక్తనాళం ద్వారా ఒక ప్రత్యేకమైన గొట్టాన్ని (కెథటర్) పంపి, మెదడులోని పగిలిన రక్తనాళం వద్దక చేరుస్తారు. అక్కడ 'ప్లాటినం కాయిల్స్' వేసి, రక్తస్రావాన్ని తక్షణమే అదుపులోకి తెచ్చారు. రోగి కొద్ది రోజుల్లోనే పూర్తిగా కోలుకున్నారు,

ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యం అందించడమే మా లక్ష్యం యాజమాన్యం ఈ అద్భుత విజయంపై శాంతిరామ్ హాస్పిటల్ డైరెక్టర్ %ు% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిద్దె రఘురామ్, జనరల్ మేనేజర్ ఫ్రాన్సిస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మిస్టర్ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు.

హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలలో మాత్రమే లభించే అత్యంత సంక్లిష్టమైన న్యూరో చికిత్సలను, ఇప్పుడు 24/7 శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తేవడం మా ఆశయం నెరవేరింది అన్నారు. దానికి ఈ విజయవంతమైన సర్జరీయే నిదర్శనం అన్నారు. అత్యుత్తమ వైద్యులు, ఆధునిక సాంకేతిక పరికరాలు మా బలం" అని వారు తెలిపారు. 24/7 న్యూరో ఎమర్జెన్సీ సేవలు: డాక్టర్ నవీన్ కుమార్ గోడా డాక్టర్ నవీన్ కుమార్ గోడా మాట్లాడుతూ, "ఇటువంటి సంక్లిష్టమైన న్యూరో-వాస్క్యులర్ ఎమర్జెన్సీలకు, నిపుణులైన ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, న్యూరో సర్జన్, న్యూరో ఫిజీషియన్ల సమన్వయం చాలా అవసరం అని తెలిపారు. మా హాస్పిటల్‌లో ఈ బృందం 24/7 అందుబాటులో ఉండటం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్, అన్యూరిజం వంటి సమస్యలకు, సమయం కోల్పోకుండా మా హాస్పిటల్‌కు వస్తే, అధునాతన చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు" అని భరోసా ఇచ్చారు.

ప్రజలకోసం: 'బ్రెయిన్ అన్యూరిజం' లక్షణాలను విస్మరించవద్దు!

మెదడులోని రక్తనాళం ఉబ్బి, అకస్మాత్తుగా పగలడాన్నే 'అన్యూరిజం రక్తస్రావం' అంటారు. ఇది అత్యంత ప్రమాదకరమైనది.

ప్రమాద సంకేతాలు:తీవ్రమైన తలనొప్పి జీవితంలో ఎన్నడూ లేనంత భరించలేని, ఆకస్మిక తలనొప్పి ('థండర్‌క్లాప్ హెడేక్' అని కూడా అంటారు)వాంతులు, వికారం,

మెడ బిగుసుకుపోవడం,

కళ్లు మసకబారడం లేదా డబుల్ విజన్,

అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడం. పై లక్షణాలు దేనిలోనైనా కనిపిస్తే అది బ్రెయిన్ స్ట్రోక్ లేదా అన్యూరిజం కావచ్చు, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే ఇంటర్నేషనల్ న్యూరాలజీ , న్యూరో సర్జరీ మరియు 24/7 క్యాథ ల్యాబ్ సదుపాయాలు ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (శాంతిరాం వంటివి ) లకు తరలించడం అత్యవసరం అని తెలిపారు,

# అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా మంచి పోషకాహారాన్ని అందించాలి

**పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చర్యలు తీసుకోవాలి**
**పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లులకు పిల్లల ఆరోగ్యంపై అవగాహన కలిగించాలి**
**అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కచ్చితంగా కిచెన్ గార్డెన్స్ పెంచాలి**
**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, నవంబర్ 15: అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా మంచి పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సిడిపిఓ లను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ నుండి మహిళా,శిశు సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సిడిపిఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన కర్నూలు జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి, పిల్లలకు మంచి పోషకాహారాన్ని అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకి అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని, కేంద్రాలకు పిల్లలందరూ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు పోషకాహారం లోపం లేకుండా, ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు ఉండేలా మంచి పోషకాహారాన్ని అందించాలన్నారు.. కేంద్రాలు శుభ్రంగా నిర్వహించాలని, అలాగే పిల్లలు కూడా శుభ్రంగా ఉండేలా తల్లులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు ను ఎప్పటికప్పుడు చెక్ చేయాలని, ఏదైనా సమస్య ఉంటే డాక్టర్ వద్దకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లులకు పిల్లల ఆరోగ్యంపై అవగాహన కలిగించాలని, అలాగే పోషకాహారం లోపం, ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు లేని పిల్లల తల్లులతో వాట్సప్ గ్రూపులు క్రియేట్ చేసి, అందులో పోషకాహారానికి సంబంధించిన వీడియోలు పోస్ట్ చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిడిపిఓ లు, సూపర్ వైజర్లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ లు చేయాలన్నారు. వారితో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమీక్షలు నిర్వహించుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్ లు నిర్వహించాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. శిథిలమైన భవనాల్లో పిల్లలను ఉంచవద్దని, అలాంటి భవనాలు ఉన్న చోటఅద్దె భవనం లోకి వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కచ్చితంగా కిచెన్ గార్డెన్స్ పెంచాలని, అందులో పిల్లలకు పోషకాహారం కోసం ఆకు కూరలు, కాయగూరలు పండించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్యం అని, పిల్లల కోసం కొన్ని వీడియోలు తయారు చేస్తున్నామని, వాటిని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న టీవీల్లో ప్రదర్శించి పిల్లలకు చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

అలాగే గర్భవతులకు టేక్ హెూమ్ రేషన్ కింద అందిస్తున్న 11 ఐటమ్స్ కచ్చితంగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. టేక్ హెూమ్ రేషన్ వచ్చిన రెండు రోజుల్లోపే అందించాలన్నారు.

మద్దికెర, హాలహర్వి, మంత్రాలయం మండలాలలో పిల్లలు వయసుకు తగ్గ బరువు అంశంలో వెనుకబడి ఉన్నారని, అలాగే కృష్ణగిరి, కల్లూరు,హాలహర్వి మండలాల్లో ఎత్తుకు తగ్గ బరువు అంశంలో వెనుకబడి పఉన్నారని, ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ అంశంలో మద్దికెర, ఆలూరు, కర్నూల్ అర్బన్ మండలాలు వెనుకబడి ఉన్నాయని, ఈ అంశాల్లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఆయా మండలాలకు సంబంధించిన సిడిపిఓ లను ఆదేశించారు. ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు అంశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి, రెండు నెలల లోపు పిల్లలందరూ సరైన విధంగా ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు

## గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

**పాణ్యం నవంబర్ 15 పల్లె వెలుగు:**

58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాణ్యం గ్రంథాలయం నందు శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రంథాలయ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో %-% ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాట తో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి విద్యార్థులకు తెలియజేశారు.పుస్తకము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను




చదివే అలవాటు చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గవర్నమెంట్ హై స్కూల్, లక్ష్మీ గాయత్రి,కె ఆర్ ఆర్ హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు,గ్రంథాలయ పాఠకులు,ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



గూడూరు పల్లెవెలుగు నవంబర్ 15:

గూడూరు గ్రంథాలయంలో 58 వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కవిత బాయి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు గూడూరు గ్రంథాలయములోని అనేక పుస్తకాలు పరిశీలించి, చదివి ఆనందించారు. గ్రంథాలయ అధికారిణి కవిత బాయి మాట్లాడుతు గూడూరు గ్రంథాలయం లో దాదాపుగా పదివేల పుస్తకాలు వున్నాయని విద్యార్థిని విద్యార్థులు స్వల్ప రుసుము తో వున్న గ్రంథాలయ సభ్యత్వం తీసుకొని ఎన్నో మంచి పుస్తకాలను చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కవిత బాయి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

**ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వం కొనసాగించకపోతే దశల వారీ ఉద్యమాలకు సిద్ధమవుతాం**
**పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్.**

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 15:

స్థానిక ఆదోని పట్టణంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాట్లాడుతురాష్ట్రంలో మెడికల్ కాలేజీల పి.పి.పి విధానానికి ఇంత వ్యతిరేకత ఉన్నప్పటికీ కూటమి వెనక్కి తగ్గడం లేదు అంటే అందులో లాభం ఎంత ఉందో స్పష్టం అవుతుంది. మెడికల్ కాలేజీలు ప్రభుత్వాలు నడపలేవని వాదన అసత్యం ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో డజన్ల కొద్ది ప్రభుత్వ మెడికల్ కళాశాలలు విజయవంతంగా నడుస్తున్నాయి. అధికారంలోకి రాకముందు సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ప్రైవేట్ పార్టనర్షిప్ మార్గం నుంచి కూడా ప్రజలను మోసం చేయడమే అని అన్నారు.ప్రభుత్వం 17 కొత్త వైద్య కళాశాలలో 10 కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ పిపిపి పద్ధతిలో నడపాలని తీసుకున్న నిర్ణయం పూర్తిగా విద్య వ్యతిరేకమని అన్నారు. ఆదోని, మదనపల్లె ,మార్కాపురం, పులివెందల, పెనుకొండ పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం,బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల




1500 ఎంబీబీఎస్ సీట్లు ప్రభావితమవుతాయని రిజర్వేషన్లు తగ్గి ఫీజులు అమాంతం పెరుగుతాయని ఆయన విమర్శించారు. ఈ విధానం పేద మధ్యతరగతి విద్యార్థులను వైద్య విద్య నుండి దూరం చేస్తోందని ప్రభుత్వం పారదర్శకత లేకుండా కన్సల్టెన్సీల ద్వారా కళాశాలను ప్రైవేటుకరించడానికి కుట్రలు పొందుతుందని తీవ్రంగా విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలో పిపిపి నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జీవో 107,108 లను రద్దుచేసి అన్ని 17 కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము లేని ఎడల పెద్ద ఎత్తున దశలవారీ ఉద్యమాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ రాజేష్,జిల్లా నాయకులు బంగారు రాజు డివిజన్ సెక్రెటరీ శివ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తు చేయండి




**-సిపిఎంనాయకుల డిమాండ్**

ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 16

ఆదోని పట్టణంలో గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

ఆదోని నుండి పెద్ద హరివాణం వరకు రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడినయని దాని వల్ల ప్రమాదంలో కూడా ఎక్కువ జరుగుతున్నాయని సిపిఎం పార్టీ మండల నాయకులు తిక్కప్ప, లక్ష్మన్న, గర్జప్ప ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు అధికారులు వెంటనే స్పందించి గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలియజేశారు. అధికారులు వెంటనే స్పందించిన ఎడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున రాస్తారోకోని నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రసూల్, కుమార్ పాల్గొన్నారు.

# శాంతిరామ్‌లో మెదడుకు 'పిన్-హోల్' సర్జరీ

**-కోత, కుట్లు లేకుండానే ప్రాణాపాయం నుంచి రక్షణ**
**-అత్యంత సంక్లిష్టమైన 'బ్రెయిన్ అన్యూరిజం' రక్తస్రావానికి ఆధునిక చికిత్స**

నంద్యాల బ్యూరో. నవంబరు 15 . (పల్లె వెలుగు ):

శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, అత్యంత సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను 'పిన్-హోల్' పద్ధతిలో, అంటే కోత, కుట్లు, మచ్చ లేకుండా నిర్వహించి, ఒక 63 ఏళ్ల వ్యక్తికి ప్రాణదానం చేశారు.వివరాల్లోకి వెళితే, 63 సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి, 'బ్రెయిన్ అన్యూరిజం' (మెదడులోని రక్తనాళం ఉబ్బి పగలడం) కారణంగా తీవ్రమైన రక్తస్రావంతో, ప్రాణాపాయ స్థితిలో శాంతిరామ్ హాస్పిటల్ ఎమర్జెన్సీకి వచ్చారు. ఇలాంటి కేసులలో ప్రతి నిమిషం అమూల్యమైనది. వెంటనే స్పందించిన హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ గోడా మరియు న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివరామరెడ్డి నేతృత్వంలోని బృందం, పరిస్థితిని సమీక్షించింది.సాధారణంగా ఇలాంటి సందర్భాలలో, ఓపెన్ బ్రెయిన్ సర్జరీ (పుర్రెను తెరిచి) చేస్తారు, ఇది అత్యంత క్లిష్టమైనది మరియు రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ, శాంతిరామ్ వైద్య బృందం అత్యాధునిక 'ఎండోవాస్కులర్ కాయిల్ ఎంబోలైజేషన్' పద్ధతిని ఎంచుకుంది.ఈ విధానంలో, ఎటువంటి కోత లేకుండా, కేవలం తొడ భాగం నుంచి రక్తనాళం ద్వారా ఒక ప్రత్యేకమైన గొట్టాన్ని (కెథెటర్) పంపి, మెదడులోని పగిలిన రక్తనాళం వద్దకు చేరుకున్నారు. అక్కడ 'ప్లాటినం కాయిల్స్' వేసి, రక్తస్రావాన్ని తక్షణమే అదుపులోకి తెచ్చారు. రోగి కొద్ది రోజుల్లోనే పూర్తిగా కోలుకున్నారు.ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యం అందించడమే మా లక్ష్యం: యాజమాన్యం




ఈ అద్భుత విజయంపై శాంతిరామ్ హాస్పిటల్ డైరెక్టర్ %డ% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రఘురామ్, జనరల్ మేనేజర్ ప్రాన్సిన్, మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మిస్టర్ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. "హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలలో మాత్రమే లభించే అత్యంత సంక్లిష్టమైన న్యూరో చికిత్సలను, ఇప్పుడు 24/7 శాంతిరామ్ హాస్పిటల్‌లో అందుబాటులోకి తేవడం మా ఆశయం. దానికి ఈ విజయవంతమైన సర్జరీయే నిదర్శనం. అత్యుత్తమ వైద్యులు, ఆధునిక సాంకేతిక పరికరాలు మా బలం" అని వారు తెలిపారు.24/7 న్యూరో ఎమర్జెన్సీ సేవలు: డాక్టర్ నవీన్ కుమార్ గోడా

డాక్టర్ నవీన్ కుమార్ గోడా మాట్లాడుతూ, "ఇటువంటి సంక్లిష్టమైన న్యూరో-వాస్కులర్ ఎమర్జెన్సీలకు, నిపుణులైన ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, న్యూరో సర్జన్ మరియు న్యూరో ఫిజీషియన్ల సమన్వయం చాలా అవసరం. మా హాస్పిటల్‌లో ఈ బృందం 24/7 అందుబాటులో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. బ్రెయిన్ స్ట్రోక్, అన్యూరిజం వంటి సమస్యలకు, సమయం కోల్పోకుండా మా హాస్పిటల్‌కు వస్తే, అధునాతన చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు" అని భరోసా ఇచ్చారు.ప్రజలకోసం: 'బ్రెయిన్ అన్యూరిజం' లక్షణాలను విస్మరించవద్దు!

మెదడులోని రక్తనాళం ఉబ్బి, అకస్మాత్తుగా పగలడాన్నే 'అన్యూరిజం రక్తస్రావం' అంటారు. ఇది అత్యంత ప్రమాదకరమైనది.ప్రమాద సంకేతాలు తీవ్రమైన తలనొప్పి: జీవితంలో ఎన్నడూ లేనంత భరించలేని, ఆకస్మిక తలనొప్పి ('థండర్‌క్లాప్ హెడేక్' అని కూడా అంటారు).వాంతులు మరియు వికారం.మెడ బిగుసుకుపోవడం .కళ్లు మసకబారడం లేదా డబుల్ విజన్.అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడం.ఈ లక్షణాలు దేనిలోనైనా కనిపిస్తే, అది 'బ్రెయిన్ స్ట్రోక్' లేదా 'అన్యూరిజం' కావచ్చు. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా, వెంటనే ఇంటర్వెన్షనల్ న్యూరాలజీ, న్యూరోసర్జరీ మరియు 24/7 క్యాథ్ ల్యాబ్ సదుపాయాలు ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు (శాంతిరామ్ వంటివి) తరలించడం అత్యవసరం.

## నవంబర్ 17న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'



**ప్రజల నుంచి వినతుల స్వీకరణ: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**
**అర్జీల సమాచారం కోసం కాల్ సెంటర్ 1100 సంప్రదించాలి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

ఈ నెల 17వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో మరియు డివిజన్ స్థాయిలో కూడా ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఏకకాలంలో జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అర్జీల పరిష్కార స్థితి కోసం ప్రత్యేక సేవలు

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా లేదా పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకోవడానికి కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. అలాగే, అర్జీదారులు %మీకోసం.ఏపీ.జీఓవీ.ఇన్% వెబ్‌సైట్ ద్వారా కూడా వారి అర్జీలను నమోదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాల్య వివాహాల నిర్మూలన,వరకట్న నిషేధం అంశంపై సంబంధించి జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు,పోలీస్ అధికారులు, ఎన్జీవో లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలపైన విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎడ్యుకేషన్, పోలీస్,స్త్రీ శిశు సంక్షేమ శాఖలతో పాటు ఎన్జీవో లు ఈ అంశంలో కీలకంగా పని చేయాలన్నారు. పాఠశాలల్లో 8 వ తరగతి నుండి 10 వ తరగతి లో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి పూర్తిగా వివరించాలని చెప్పామని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి కూడా పిల్లలకు చెప్పాలని సూచించామని, కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు కూడా వివరించాలని కలెక్టర్ సూచించారు. సచివాలయంలో మహిళా పోలీస్ ద్వారా బాల్యవివాహాలు జరుగుతున్న అంశంపై వివరాలు సేకరించి, గ్రామ స్థాయి కమిటీలు ఫాలో అప్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..





వరకట్న నిషేధ చట్టం -1961 అమలు పై చర్చిస్తూ, ఎక్కడెక్కడ కేసులు ఎక్కువగా రికార్డు అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్, ఎమ్మిగనూరు, కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ లో ఎక్కువగా కేసు లు రికార్డు అయ్యాయని ఐసిడిఎస్ పిడి తెలిపారు. వరకట్నం చట్టవిరుద్ధం అయినప్పటికీ, ప్రస్తుత కాలంలోనూ కొనసాగడం పట్ల కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు..ఈ ఈ అంశంలో తల్లిదండ్రుల్లో మార్పు రావాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు, ఆదోని ఆర్.డి.ఓ లు అజయ్ కుమార్, సందీప్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, , ఐసీడీఎస్ పిడి విజయ, %చీ+బా% లు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాముల భిక్షలో కాటసాని రాంభూపాల్ రెడ్డి



-ప్రత్యేక పూజలు నిర్వహించి, భిక్షను ప్రారంభించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కల్లూరు అర్బన్ 26వ వార్డులో వైఎస్ఆర్సిపి నాయకులు సాయి కుమార్ నివాసంలో అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నిర్వాహకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన, తొలుత అయ్యప్ప స్వాములతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వాములకు భిక్షను వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం





### - నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర%-%స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, టౌన్ మోడల్ పాఠశాల విద్యార్థులతో కలిసి కొండారెడ్డి బురుజు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా కళాశాల మైదానంలో విద్యార్థులతో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, అనంతరం ర్యాలీ ముగింపులో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమిషనర్ శుభ్రత అలవాట్లు చిన్నప్పటి నుంచే పెంచుకోవాలని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి మంచి చర్యలతో నగరం మరింత పరిశుభ్రంగా మారుతుందని అన్నారు. ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన ఆలోచన ఉండాలి, అప్పుడు మాత్రమే నగర అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవంలో పాల్గొన్న తాసిల్దార్ వెంకటరమణ..

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక :**

నంద్యాల జిల్లా గడివేముల శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించడం జరిగింది. గ్రంథాలయ అధికారి వి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గడివేముల ఎమ్మార్వో వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల ద్వారా గ్రంధాలయ ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకుంటారని అని అన్నారు. గ్రంధాలయాల్లో ఉన్న పుస్తక ప్రదర్శన ద్వారా పాఠకులు విజ్ఞానాన్ని పొందడం జరుగుతుందన్నారు. గడివేముల గ్రంధాలయము పాఠకులకు బిల్డింగ్ సరిపోని కారణంగా జిందాల్ వారి సహకారంతో ఖాళీ స్థలంలో బిల్డింగ్ ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తానని చెప్పారు. శ్రీ రాజరాజేశ్వరి హై స్కూల్ హెడ్మాస్టర్ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో ఉండటం అందరికీ ఉపయోగకరంగా ఉందన్నారు. గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి




పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు అనంతరం ఎమ్మార్వో గారికి సన్మానించడమైనది.ఈ కార్యక్రమంలో ఏబీ.ఎన్. రాఘవేంద్రరావు,టీచర్ చెన్నయ్య , ప్రసాద్ మరియు గ్రామ ప్రజలు, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ను పరిశుభ్రంగా ఉంచుకుందాం




**వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ**
**ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీ.**
**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 15**

ఈరోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో పరిశుభ్రతను కాపాడతామని, పరిసరాలను రక్షిస్తాం అనే ప్రతిజ్ఞ చేశామన్నారు. కార్యక్రమం అనంతరం వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ మార్కెట్ యార్డులో వివిధ ప్రాంతాలను పరిశీలించి, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను వెంటనే శుభ్రపరచాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా ఉచిత మరుగుదొడ్లను పరిశీలించి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందు, జిందే శంకర్, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొర్నిపాడు శాఖ గ్రంధాలయం నందు పుస్తక ప్రదర్శన

**దొర్నిపాడు నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు శాఖ గ్రంథాలయంనందు గ్రంథాలయ అధికారిణి ఎస్.అఖిల బేగం ఆధ్వర్యంలో 58వ జాతియ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ వేడుకలు శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమమునకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రంథ పాఠకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ రాజేష్ మృతి

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు**
**అక్టోబర్ 15**



ఆదోని పట్టణ హనుమన్ నగర కు చెందిన ఫోటోగ్రాఫర్ రాజేష్ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ధనాపురం దగ్గర బైక్ యాక్సిడెంట్ అయ్యి ంది మెరుగైన వైద్యం కోసం కర్నూలు కు తీసుకొని వెళ్ళగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఆయన మృతి పట్ల ఫోటోగ్రాఫర్ల యూనియన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు రాజేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు

## నేటి బాలలే రేపటి యువభారతానికి ప్రగతి రథచక్రాలు

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 15:**

ఈరోజు నారాయణ పాఠశాలలో జరిగినటువంటి బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం రమేష్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు అని పిల్లలు మన ప్రతిరూపాలు పిల్లలు మన ఆశాదీపాలు పిల్లలు మన ఇంటి కాంతులు మన ఆశలు పిల్లల ఆశయాలుగా మార్చవద్దు మన కోరికలు పిల్లల భవిష్యత్తుగా తీర్చిదిద్దొద్దు వారి ఆశలు ఆశయాలు కోరికలు కొంటె పనులు అన్నింటిని గౌరవిద్దాం అవసరమనుకుంటే మార్గ నిర్దేశం చేద్దాం నేటి బాలలు రేపటి పౌరులు అని కాకుండా నేటి బాలలు రేపటి యువ భారతానికి ప్రగతిరథ చక్రాలు అని గుర్తిద్దాం నెహ్రూ కు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు పిల్లలు నెహ్రూ ని




చాచా నెహ్రు అని కూడా ప్రేమగా పిలిచేవారని భారత తపాలా శాఖ వారు ప్రతి సంవత్సరం నవంబర్ 14 న తపాలా బిల్లా ను విడుదల చేస్తుంది అని ఏ జీ ఎం రమేష్ కుమార్ తెలిపారు అధ్యక్షత వహించిన లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ బోసి నవ్వుల బుజ్జాయిలు మృదువైన లే లేతపు రేకులు అల్లరి ఆటలే వారి లోకం ఆకలి అమ్మే వారికి ముఖ్యం ప్రేమను పంచే విశాల దాతలు కుతంత్ర లేరుగని శాంతి పోతాలు రేపటి బావి బంగార



పౌరులందరికీ బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు ముందుగా ఆట పాటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడంతో పాటు కేక్ కటింగ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## పశువుల త్రాగు నీరు,మేత అవసరాల కోసం 60 ఎకరాలు భూమి కేటాయింపు



**పాణ్యం నవంబర్ 15 పల్లె వెలుగు :**

మండలం పరిధిలోని పిన్నాపురం గ్రామంలో సోలార్ అవసరాల కోసం ప్రభుత్వం భూములు కేటాయించడం వల్ల ప్రజల జీవనోపాధి అయిన పశుపోషణ ఆవులు, బర్రెలు,గొర్రెలు ,మేకలు పెంపకం దారులు ఎదుర్కొంటున్న త్రాగునీరు,పశువులకు మేత ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ వారు అనేకమార్లు రెవెన్యూ మరియు సోలార్ కంపెనీ వారి దృష్టికి తెచ్చి,పలుమార్లు ఆందోళనలు చేసినందు వల్ల,సిఐ కిరణ్ కుమార్ రెడ్డి ఇరువర్గాల మధ్య గొడవలు లేకుండా చేసేందుకు శనివారం తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి,సోలార్ కంపెనీ ప్రతినిధులు,సర్వే బృందము ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామచంద్రుడు,రైతు సంఘం మండల నాయకులు శ్రీనివాసరావు,ప్రసాద్,కృష్ణ గ్రామ రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు,గ్రామ సర్పంచ్ కృష్ణ



అందరూ కలిసి సోలార్ కంపెనీ వారి నుండి 60 ఎకరాల విస్తీర్ణంగల భూమిని, పశువులకు తాగునీటి కుంట కోసం పశువుల మేత పొలాలకు వెళ్లి రావడానికి కంపెనీ వారి నుండి ఎలాంటి ఆటంకాలు లేకుండా గ్రామ ప్రజా అవసరాల దృష్టిలో ఉంచుకొని కేటాయించినట్లు కొలతలు వేసి చూపించడం జరిగినది.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి,సీఐ కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.గ్రామంలో సర్వే నెంబర్ 212 లోని ప్రభుత్వ భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం త్వరగా వచ్చే విధంగా చూడాలని అధికారులకు సోలార్ ప్రతినిధులకు తెలిపారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

-డి ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్.




**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 15**

శుక్రవారం ఆదోని ఏరియా హాస్పిటల్ లో దివ్యాంగులు వివిధ ప్రాంతాల నుండి వచ్చినటువంటి వాళ్ళు రి వెరిఫికేషన్ చెకప్ నిర్వహించుకున్నారు డి ఇ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ దివ్యాంగులను సందర్శించి వారి అందరితో మాట్లాడుతూ మీరు అధర్య పడకండి ధైర్యంగా ఉండండి. రీ వెరిఫికేషన్ పేరు తో అర్హులైన వారికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ఎంతటి పోరాటానికైనా మేము సిద్ధమని తెలియజేశారు.

## శివ నందికి మండలి సభ్యుల నియామకం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబరు 15:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమలకాలువ గ్రామంలోని శివ నందీశ్వర స్వామి దేవస్థానానికి శనివారం ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం జరిగింది. నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి పి హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానానికి నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. దేవస్థానానికి చైర్మన్ గా మద్దిగారి పుష్పరాజును ఎన్నుకున్నారు. ధర్మకర్తలుగా వెంకటేశ్వర్లు, ఆర్ లక్ష్మీదేవి, కె వెంకటేశ్వర్లు ఆర్ లక్ష్మి, ఏ పార్వతమ్మ నాగేశ్వరమ్మ, వి చంద్రకళ, జి సదాశివరావును ఎన్నుకున్నారు. దేవగుడి భవాని శంకర్ శర్మను ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ మరి బలరాముడు,మద్దిగారి భూపాల్, తోట శివయ్య దేవస్థానం అర్చకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఎన్నికలు




**విజయవాడ. నవంబరు 15 .**
**(పల్లె వెలుగు ):**



విజయవాడ లోని రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో ఈ రోజు రాష్ట్ర నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగిందని రెడ్ క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు .ఈ సమావేశంలో మొదటగా వివిధ జిల్లాల చైర్మన్లను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొని ప్రమాణం చేసిన తర్వాత రాష్ట్ర చైర్మన్గా రామారావు, వైస్ చైర్మన్ గా రామచంద్ర రాజు, కోశాధికారి గా డా. శ్రీహరి రావు, ప్రధాన కార్యదర్శిగా ఫరీదా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి నంద్యాల కర్నూలు చైర్మన్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా బిర్సా ముండ 150వ జయంతి వేడుకలు

**నంద్యాల . నవంబరు 15 .**
**(పల్లె వెలుగు ):**






బ్రిటిషర్ల పరిపాలన కాలంలో, జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన,స్వాతంత్ర ఉద్యమ రూపకర్త, అడవి తెగకు చెందిన బిర్సా ముండ  150వ జయంతి వేడుకలను నంద్యాల జిల్లాలోని బొమ్మల సత్రం గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకి బిర్సా ముండ గురించి అవగాహన వచ్చేలా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ ఏబీవీపీ నాయకులు వెంకటయ్య మాట్లాడుతూ, బ్రిటిషర్లు విభజించు పాలించు అనే విధానాన్ని అమలుపరుస్తున్న సమయంలో, బిర్సా ముండ , స్వాతంత్ర్య ఉద్యమం కోసం కోసం పురుడు పోసిన మహనీయుడని, ఇలాంటి గొప్ప మహనీయుల జీవితాలను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులతో చెబుతూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో  వీరేంద్ర , నంద్యాల బాగ్ కన్వీనర్ లక్ష్మీనరసింహ , మణి , వెంకటేష్ పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి : త్వరలో పనుల ప్రారంభం

**పోరుమామిళ్ల నవంబర్ 15 ( పల్లె వెలుగు)**

బస్టాండ్ అభివృద్ధి పనులు త్వరలో..

పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులు చాలా త్వరలో ప్రారంభమవుతాయని బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ ప్రకటించారు. శనివారం పోరుమామిళ్ల బస్టాండ్ను పరిశీలించి, అనంతరం మీడియాతో మాట్లాడారు.

ప్రయాణికుల సంఖ్య అధికం %-% సదుపాయాల లోపం..

ప్రతిరోజు దాదాపు 5 వేల మంది ప్రయాణికులు, సుమారు 100కు పైగా బస్సు సర్వీసులు ఈ బస్టాండ్ వినియోగిస్తున్నప్పటికీ, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేవని, అందువల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

దీనిని దృష్టిలో ఉంచుకుని మొదట మూత్రశాల నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

కఠిన చర్యల హెచ్చరిక..

బస్టాండ్ పార్కింగ్ లోపల తప్ప బయట వాహనాలు నిలపరాదని, నిలిపితే టైర్లలో గాలి తీసి రూ.1000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. వాగ్వాదం చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు.సర్వీసుల సమాచారం మైక్ ద్వారా ప్రకటించే విధానం మరియు నోటీసు బోర్డ్ ఏర్పాటు కూడా చేయనున్నట్లు తెలిపారు.



బస్టాండ్ లోకి బయటి ఆటోలకు నో..

బయటకు చెందిన ఆటోలను బస్టాండ్ లోకి రానీయకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. త్వరలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.శబరిమల, అరుణాచలం, ఎస్హెచ్ఏఆర్ ప్రత్యేక సర్వీసులు..

బద్వేలు డిపో పరిధిలో ఈ వరకు శబరిమల బస్సులు నడపకపోయినా, ఇప్పుడు శబరిమల సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. కిలోమీటర్ చార్జ్ రూ.57, రోజుకు సుమారు రూ.1000, 36 సీట్లు ం 7 ఉచిత సీట్లు అందుబాటులో ఉంటాయి.ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ వాహనాల్లోనే భద్రంగా ప్రయాణించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదనంగా అరుణాచలం, శ్రీహరికోట, మరియు ప్రతీ ఆదివారం నారాయణ స్వామి మఠం



కు ప్రత్యేక సర్వీసులు నడుస్తున్నాయని చెప్పారు.

దాతలు ముందుకు రావాలని పిలుపు..


ఇప్పటికే బద్వేలు డిపో పరిధిలోని పలు బస్టాండ్లలో దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోరుమామిళ్లలో కూడా సేవాభావం ఉన్న దాతలు ముందుకు రావాలని కోరారు.

**షాపులపై చర్యలు %-% జరిమానాలు విధింపు..**

బస్టాండ్లో అనుమతించిన ప్రమాణాలకు మించి షాపులు నడుపుతున్నవారిపై జరిమానాలు విధించారని తెలిపారు. వ్యవసాయ పనిముట్ల కోసం ఇచ్చిన అనుమతిని పండ్ల దుకాణంగా మార్చినట్లు ఫిర్యాదులు రావడంతో రూ. 5,000 జరిమానా విధించినట్లు వెల్లడించారు.ఇంకా పలు షాపులపై కూడా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంఈ శ్రీనివాస వర్మ, కంట్రోలర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# ‘అభ్యాసమే’ భవిష్యత్తుకు బీమా

ఉద్యోగ భద్రతకు ‘నైపుణ్యాభివృద్ధి’ తప్పనిసరి
జీతంలో పది శాతమైనా నేర్చుకోవడానికి వెచ్చించాల్సిందే
అప్స్కిల్లింగ్ లేకపోతే నిలదొక్కుకోవడం కష్టమే



న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ మార్కెట్ వేగంగా మారుతోంది. డిగ్రీతో చదువు పూర్తయ్యే కాలం పోయింది. ఉద్యోగం దక్కాలన్నా.. దక్కిన ఉద్యోగం నిలబడాలన్నా.. కెరీర్లో ఎదగాలన్నా.. నిలకడైన నైపుణ్యాభివృద్ధి (అప్స్కిల్లింగ్) తప్పనిసరి. ఉద్యోగ మార్కెట్కు తగ్గట్టుగా ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ ఉండాలి. మనకున్న నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి. పోటీ ప్రపంచానికి అనుగుణంగా మనల్ని మనం మార్చుకోవాలి. ఇప్పుడు నిపుణులు ఇదే విషయాన్ని చెప్తున్నారు. ఉద్యోగాలకు సంబంధించిన కొత్త కోర్సులను చేయడంపై దృష్టి పెట్టాలని అంటున్నారు. ఇందుకు.. వచ్చే జీతంలో కనీసం పది శాతమైనా ‘నేర్చుకోవడం’పై పెట్టుబడిగా పెట్టాలని సూచిస్తున్నారు. ఇప్పుడు అభ్యాసంపై చేసే ఖర్చు భవిష్యత్ ఉద్యోగ భద్రతకు కొత్త బీమా అని వివరిస్తున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం పొందాలంటే అందుకు తగిన అర్హతతో పాటు నైపుణ్యాలను కలిగి ఉండాలి.

ప్రభుత్వాలు, విద్యాసంస్థల నిర్లక్ష్యం కారణంగా తగిన నైపు ణ్యాలు లేని ఎంతో మంది యువత డిగ్రీలు చేసిన తర్వాత కూడా ఉద్యోగాలులేక ఖాళీగా ఉంటున్నారు. మరికొందరు తమ చదువుకు సంబంధంలేని పనులను చేస్తున్నారు. అయితే ఉద్యోగాలను పొందడం, దానిని నిలబెట్టుకోవడం కోసం కేవలం డిగ్రీల మీదనే ఆధారపడకుండా నైపుణ్యాలను పెంచుకోవడంపై యువత, ఉద్యోగులు దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మార్కెట్లో వస్తున్న కొత్త మార్పులను గమనిస్తూ, ఉద్యోగ, ఉపాధులకు అవసరమైన కోర్సుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవాల ని అంటున్నారు. ఈ విషయంలో ఒక ముందు చూపుతో వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

ఒక ఉద్యోగం చేస్తున్న సమయంలోనే తమకు వచ్చే జీతంలో ఎంతో కొంత కొత్త కోర్సులు నేర్చుకోవడానికి వెచ్చించాలని అంటున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కొంత సమయాన్నీ కేటాయించాలని చెప్తున్నారు. అలా చేయకపోతే కెరీర్ ప్రమాదంలో పడిపోయే ప్రమాదం ఉంటుందనీ, దాని ప్రభావం ఆ వ్యక్తి మీద ఆధారపడే మొత్తం కుటుంబం పైనా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇలా నేర్చుకోవడాన్ని ఒక ఖర్చుగా చూడకూడదనీ, భవిష్యత్ కోసం చేసే పెట్టుబడిలా భావించాలని టీమ్లీస్ ఎడ్టెక్ సీఈఓ శాంతను రూజ్ అన్నారు. ”అప్స్కిల్లింగ్ను అప్పుడప్పుడూ చేసే కోర్సుల్లా కాకుండా ప్రతినెలా ప్లాన్ చేసే ఖర్చుగా తీసుకోవాలి. దీని కోసం నెల ఆదాయంలో పది శాతం పక్కకు పెట్టాలి. కెరీర్ ప్రారంభ దశలో చిన్న కోర్సులు, మైక్రోక్రెడెన్సియల్స్ మంచిది. అనుభవజ్ఞులకు లీడర్షిప్, టెక్-స్పెషలైజేషన్ కోర్సులు సరిపోతాయి” అని చెప్పారు.కోర్సులపై ఖర్చు.. భవిష్యత్ ఉద్యోగ భద్రతకు పునాది

ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ వేగంగా మారుతోంది. ఏఐ ప్రస్తుత సంప్రదాయ నైపుణ్యాలను పూర్తిగా మార్చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం తప్పనిసరి అని నెక్స్ట్లీప్ సహవ్యవస్థాపకులు, సీఈఓ అరిందం ముఖర్జీ అన్నారు. ఇందుకు ఆన్లైన్లో ఉచిత కంటెంట్ చాలానే ఉన్నదని చెప్తున్నారు. రీల్స్, ఓటీటీలు, సోషల్మీడియాపై వెచ్చించే సమయంలో కొంత కొత్త నైపుణ్యాలను పొందే విషయంలో పెడితే ఎంతో ఉపయోగం ఉంటుందని అంటున్నారు. నైపుణ్యాల మెరుగుదలలో భాగంగా కోర్సులపై చేసే ఖర్చును భవిష్యత్ ఉద్యోగ భద్రతకు పునాదిగా మాత్రమే చూడాలని వీరు చెప్తున్నారు.

**నిరంతర అభ్యాసంతో దీర్ఘకాలిక ఫలితాలు**కొత్త కోర్సులు చేయడం ద్వారా నిరంతరం నైపుణ్యాలను సంపాదించడం తప్పనిసరిగా మారింది. అయితే చేసే కోర్సులపై శ్రద్ధ పెడుతూ క్రమంగా నేర్చుకోవడానికి ప్రాధాన్యతనివ్వాలని నిపుణులు చెప్తున్నారు. ఒక్కసారిగా ఖరీదైన కోర్సులు చేయడం కంటే.. చిన్నగా అయినా నిరంతరం నేర్చుకోవడం ఎక్కువ ప్రయోజనాన్ని ఇస్తుందని సూచిస్తున్నారు. వీటితో తక్షణ ఫలితాలు రాకపోయినప్పటికీ.. దీర్ఘకాలంలో ఇది ఉద్యోగ భద్రత, జీతంలో పెరుగుదల, నైపుణ్యాల్లో మార్పులకు కావాల్సిన సామర్థ్యాన్ని భర్తీ చేస్తుందని వివరిస్తున్నారు.

ప్రత్యేక శ్రద్ధ అవసరం

ఇక ఉద్యోగ అవకాశాలపై ప్రత్యక్ష ప్రభావమున్న ఏఐ, మేనేజ్మెంట్, ఫ్యూచర్-జాబ్ ట్రెండ్ కోర్సులపై ప్రత్యేక దృష్టి సారించాలని శాంతను రూజ్ అన్నారు. నేడు తక్కువ ఖర్చులో కూడా హైబ్రీడ్ డిగ్రీలు, అప్రెంటైస్షిప్లు, మాడ్యులర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే కోర్సు తీసుకునే ముందు దానికయ్యే ఖర్చు, కాలపరిమితి, ఉద్యోగావకాశాల విషయంలో ఒక అంచనా వేసి ముందుకెళ్లాలని సూచిస్తున్నారు. 44 శాతం ఉద్యోగ నైపుణ్యాలు వచ్చే ఐదేండ్లలో మారిపోతాయని, భవిష్యత్ ఉద్యోగ మార్కెట్లో నిలబడాలంటే నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం తప్పనిసరి అని అంటున్నారు.

# మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్.. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం నగరంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో, ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఇటీవల కాలంలో మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. డ్రైవ్‌లో భాగంగా, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన యువకులకు మరియు ఇతర ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ సీఐ ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఈ సందర్భంగా, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత మరియు ప్రమాదాల నివారణపై రూపొందించిన అవగాహన వీడియోలను వారికి ప్రదర్శించారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతే స్వర్ణాంధ్ర లక్ష్యం

### వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు

**పోరుమామిళ్ల నవంబర్ 15 ( పల్లె వెలుగు)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం నేడు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కో ఆర్డినేటర్ డాక్టర్ బొవిల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు అధ్యక్షతన డిగ్రీ కళాశాలలో 'వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత'పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ హెచ్చీవో శ్రీమతి జి సరస్వతి హాజరై విద్యార్థులు తాము ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ గ్రామాలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలని,అలాగే వ్యర్థ పదార్థాలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.సమావేశ అనంతరం విద్యార్థులు కళాశాలలో ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సులోచన, శ్రీధర మూర్తి, శ్రీనివాసులు, పర్వీన్, నగేష్,ఈశ్వరయ్య ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**



ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి - త్వరలో పనుల ప్రారంభం

**పోరుమామిళ్ల నవంబర్ 15 ( పల్లె వెలుగు)**



బస్టాండ్ అభివృద్ధి పనులు త్వరలో..పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులు చాలా త్వరలో ప్రారంభమవుతాయని బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ ప్రకటించారు. శనివారం పోరుమామిళ్ల బస్టాండ్‌ను పరిశీలించి, అనంతరం మీడియాతో మాట్లాడారు.ప్రయాణికుల సంఖ్య అధికం - సదుపాయాల లోపం..

ప్రతిరోజు దాదాపు 5 వేల మంది ప్రయాణికులు, సుమారు 100కు పైగా బస్సు సర్వీసులు ఈ బస్టాండ్ వినియోగిస్తున్నప్పటికీ, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేవని, అందువల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.దీనిని దృష్టిలో ఉంచుకుని మొదట మూత్రశాల నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

**కఠిన చర్యల హెచ్చరిక..**బస్టాండ్ పార్కింగ్ లోపల తప్ప బయట వాహనాలు నిలపరాదని, నిలిపితే టైర్లలో గాలి తీసి రూ.1000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. వాగ్వాదం చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు.సర్వీసుల సమాచారం మైక్ ద్వారా ప్రకటించే విధానం మరియు నోటీసు బోర్డ్ ఏర్పాటు కూడా చేయనున్నట్లు తెలిపారు.

**బస్టాండ్ లోకి బయటి ఆటోలకు నో..**బయటకు చెందిన ఆటోలను బస్టాండ్ లోకి రానీయకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. త్వరలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**శబరిమల, అరుణాచలం, ఎస్‌హెచ్ఏఆర్ ప్రత్యేక సర్వీసులు..**బద్వేలు డిపో పరిధిలో ఈ వరకు శబరిమల బస్సులు నడపకపోయినా, ఇప్పుడు శబరిమల సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. కిలోమీటర్ చార్జ్ రూ.57, రోజుకు సుమారు రూ.1000, 36 సీట్లు ం 7 ఉచిత సీట్లు అందుబాటులో ఉంటాయి.ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ వాహనాల్లోనే భద్రంగా ప్రయాణించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదనంగా అరుణాచలం, శ్రీహరికోట, మరియు ప్రతీ ఆదివారం నారాయణ స్వామి మఠం కు ప్రత్యేక సర్వీసులు నడుస్తున్నాయని చెప్పారు.

**దాతలు ముందుకు రావాలని పిలుపు..**ఇప్పటికే బద్వేలు డిపో పరిధిలోని పలు బస్టాండ్లలో దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోరుమామిళ్లలో కూడా సేవాభావం ఉన్న దాతలు ముందుకు రావాలని కోరారు.

**షాపులపై చర్యలు %-% జరిమానాలు విధింపు..**

బస్టాండ్‌లో అనుమతించిన ప్రమాణాలకు మించి షాపులు నడుపుతున్నవారిపై జరిమానాలు విధించారని తెలిపారు. వ్యవసాయ పనిముట్ల కోసం ఇచ్చిన అనుమతిని పండ్ల దుకాణంగా మార్చినట్లు ఫిర్యాదులు రావడంతో రూ. 5,000 జరిమానా విధించినట్లు వెల్లడించారు.ఇంకా పలు షాపులపై కూడా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంఈ శ్రీనివాస వర్మ, కంట్రోలర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి






### తాగునీరు, మరుగుదొడ్లు, ఆహార నాణ్యతపై నిరంతర శ్రద్ధ అవసరం. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల వసతి గృహాల్లో ఉన్న మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బిసి సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమనాధ్ కుమార్, గురుకులం కోఆర్డినేటర్ శ్రీదేవి, 38 వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలను తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వదిలి వెళ్తారని, అలాంటి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాసిన 25 వేల మంది విద్యార్థుల్లో 82 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, మిగతా 18 శాతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డిసెంబర్ 5 నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తవుతుందని... 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం, అపరిశుభ్ర పరిస్థితులు, మౌలిక సదుపాయాల లోపాలను తీవ్రంగా పరిగణిస్తామని, కండక్ట్ రూల్స్ ప్రకారం సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన, ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆమె స్పష్టం చేశారు. స్పెషల్ అధికారుల నివేదికలను పరిశీలిస్తూ, ప్రతి హాస్టల్ సామర్థ్యం, గదుల లభ్యత, భవనం స్థితి, ఆర్ఓ ప్లాంటు, దోమతెరలు, మంచాలు, సిక్ రూమ్, ఆడుకునే స్థలం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల పరిస్థితి, సిబ్బంది లభ్యత వంటి అంశాలపై వివరాలు సేకరించారు.

అన్ని హాస్టల్లో తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేసే వరకు స్వయంగా పర్యవేక్షిస్తానని తాగునీరు, శుభ్రమైన టాయిలెట్లు, నాణ్యమైన ఆహారం, విద్యుత్ సదుపాయం, భద్రతా చర్యలు... వీటన్నింటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. అన్ని వసతి గృహాల్లో ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఈ సమయంలో స్పెషల్ ఆఫీసర్లు తనిఖీలు జరపాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అవసరమైనన్ని డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణ మెరుగైతే అక్కడి సామర్థ్యం పెరిగి మరింత మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. సమావేశంలో మండలాల వారీగా స్పెషల్ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ - రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి.

### రహదారి ప్రమాదాలు ట్రాఫిక్ మరియు రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**







కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో మరియు జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు శనివారం నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా విద్యార్థి దశ నుండే రహదారి ప్రమాదాలపై, ట్రాఫిక్ మరియు రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్న సంకల్పంతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం నందు గల న్యూక్లియస్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

**పోలీసు వారి ముఖ్య సూచనలు.**

మైనర్లకు వాహనాలు వద్దు.

18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపరాదు. నిబంధన ఉల్లంఘిస్తే తల్లిదండ్రులు/సంరక్షకులపై చట్టపరమైన చర్యలు తప్పవు.

హెల్మెట్ %ఽ% సీట్ బెల్ట్ తప్పనిసరి:లి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనివార్యం. ఇది ప్రాణాలను కాపాడే భద్రతా కవచం.

వేగం %ఽ% లోడ్ నియంత్రణ: వేగం కన్నా ప్రాణం మిన్న అనే సూత్రాన్ని ఎప్పుడూ మరువరాదు. మరియు వాహనాల పరిమితికి మించి వస్తువులను ప్రయాణికులను రవాణా చేయరాదు .

డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదు.

మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు.

వాహనాలు నడుపు సందర్భంలో సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

త్రిబుల్ రైడింగ్ చేయరాదు.

మోటర్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు త్రిబుల్ రైడింగ్ చేయడం వలన వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా విద్యార్థులే కాక నంద్యాల జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు.

జీవితం మీది - రక్షణ మీ చేతుల్లోనే! అనే విషయాన్ని ఎల్లప్పుడూ మరవరాదని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**



జిల్లాలో 2025 జనవరి నుండి అక్టోబర్ వరకు 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశాం.

మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం వలన తెలిసి తెలియని డ్రైవింగ్ తో చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు.

కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని, ట్రాఫిక్ నిబంధనలు , రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు, వాహనాల యజమానులకు సూచించారు.

ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటన్నారు.

మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో పలు ప్రదేశాలలో, పాఠశాలల్లో , కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థి దశ నుంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలని , ప్రజలందరూ జిల్లా పోలీసులకు సహకరించాలన్నారు.



2025 జనవరి నుండి అక్టోబర్ వరకు 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వ హించి వదిలి వేయడం జరుగుతుందన్నారు.

రెండవ సారి నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లైతే ఆ వాహన యజమానులు లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు , వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హెచ్చరించారు





## మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్.. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం నగరంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో, ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇటీవల కాలంలో మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. డ్రైవ్‌లో భాగంగా, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన యువకులకు మరియు ఇతర ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ సీఐ ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఈ సందర్భంగా, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత మరియు ప్రమాదాల నివారణపై రూపొందించిన అవగాహన వీడియోలను వారికి ప్రదర్శించారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతే స్వర్ణాంధ్ర లక్ష్యం

### వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు

**పోరుమామిళ్ల నవంబర్ 15 ( పల్లె వెలుగు)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం నేడు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కో ఆర్డినేటర్ డాక్టర్ బొవిల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు అధ్యక్షతన డిగ్రీ కళాశాలలో 'వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత'పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ హెచ్చీవో శ్రీమతి జి సరస్వతి హాజరై విద్యార్థులు తాము ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ గ్రామాలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలని,అలాగే వ్యర్థ పదార్థాలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.సమావేశ అనంతరం విధ్యార్థులు కళాశాలలో ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సులోచన, శ్రీధర మూర్తి, శ్రీనివాసులు, పర్వీన్, నగేష్,ఈశ్వరయ్య ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**



ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి - త్వరలో పనుల ప్రారంభం

**పోరుమామిళ్ల నవంబర్ 15 ( పల్లె వెలుగు)**



బస్టాండ్ అభివృద్ధి పనులు త్వరలో...పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులు చాలా త్వరలో ప్రారంభమవుతాయని బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ ప్రకటించారు. శనివారం పోరుమామిళ్ల బస్టాండ్‌ను పరిశీలించి, అనంతరం మీడియాతో మాట్లాడారు.ప్రయాణికుల సంఖ్య అధికం – సదుపాయాల లోపం.. ప్రతిరోజు దాదాపు 5 వేల మంది ప్రయాణికులు, సుమారు 100కు పైగా బస్సు సర్వీసులు ఈ బస్టాండ్ వినియోగిస్తున్నప్పటికీ, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేవని, అందువల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.దీనిని దృష్టిలో ఉంచుకుని మొదట మూత్రశాల నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

**కఠిన చర్యల హెచ్చరిక..** బస్టాండ్ పార్కింగ్ లోపల తప్ప బయట వాహనాలు నిలపరాదని, నిలిపితే ట్రైలర్ గాని తీసి రూ.1000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. వాగ్వాదం చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు.సర్వీసుల సమాచారం మైక్ ద్వారా ప్రకటించే విధానం మరియు నోటీసు బోర్డ్ ఏర్పాటు కూడా చేయనున్నట్లు తెలిపారు.

**బస్టాండ్ లోకి బయటి ఆటోలకు నో..** బయటకు చెందిన ఆటోలను బస్టాండ్ లోకి రానీయకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. త్వరలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**శబరిమల, అరుణాచలం, ఎస్‌హెచ్‌ఆర్ ప్రత్యేక సర్వీసులు..** బద్వేలు డిపో పరిధిలో ఈ వరకు శబరిమల బస్సులు నడపకపోయినా, ఇప్పుడు శబరిమల సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. కిలోమీటర్ చార్జ్ రూ.57, రోజుకు సుమారు రూ.1000, 36 సీట్లు o 7 ఉచిత సీట్లు అందుబాటులో ఉంటాయి.ప్రైవేటు వాహనాలు ఆశ్రయించకుండా ఆర్టీసీ వాహనాల్లోనే భద్రంగా ప్రయాణించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదనంగా అరుణాచలం, శ్రీహరికోట, మరియు ప్రతీ ఆదివారం నారాయణ స్వామి మఠం కు ప్రత్యేక సర్వీసులు నడుస్తున్నాయని చెప్పారు.

**దాతలు ముందుకు రావాలని పిలుపు..** ఇప్పటికే బద్వేలు డిపో పరిధిలోని పలు బస్టాండ్లలో దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోరుమామిళ్లలో కూడా సేవాభావం ఉన్న దాతలు ముందుకు రావాలని కోరారు.

**షాపులపై చర్యలు %-% జరిమానాలు విధింపు..**

బస్టాండ్‌లో అనుమతించిన ప్రమాణాలకు మించి షాపులు నడుపుతున్నవారిపై జరిమానాలు విధించారని తెలిపారు. వ్యవసాయ పనిముట్ల కోసం ఇచ్చిన అనుమతిని పండ్ల దుకాణంగా మార్చినట్లు ఫిర్యాదులు రావడంతో రూ. 5,000 జరిమానా విధించినట్లు వెల్లడించారు.ఇంకా పలు షాపులపై కూడా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపోఅ శ్రీనివాస వర్మ, కంట్రోలర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి






**తాగునీరు, మరుగుదొడ్లు, ఆహార నాణ్యతపై నిరంతర శ్రద్ధ అవసరం. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ వసతి గృహాల్లో ఉన్న మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమనాథ్ కుమార్, గురుకులం కోఆర్డినేటర్ శ్రీదేవి, 38 వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలను తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వదిలి వెళ్తారని, ఆలాంటి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాసిన 25 వేల మంది విద్యార్థుల్లో 82 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, మిగతా 18 శాతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డిసెంబర్ 5 నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తవుతుందని... 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం, అపరిశుభ్ర పరిస్థితులు, మౌలిక సదుపాయాల లోపాలను తీవ్రంగా పరిగణిస్తామని, కండక్ట్ రూల్స్ ప్రకారం సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన, ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆమె స్పష్టం చేశారు. స్పెషల్ అధికారుల నివేదికలను పరిశీలిస్తూ, ప్రతి హాస్టల్ సామర్థ్యం, గదుల లభ్యత, భవనం స్థితి, ఆర్ఓ ప్లాంటు, దోమతెరలు, మంచాలు, సిక్ రూమ్, ఆడుకునే స్థలం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల పరిస్థితి, సిబ్బంది లభ్యత వంటి అంశాలపై వివరాలు సేకరించారు.

అన్ని హాస్టళ్లలో తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేసే వరకు స్వయంగా పర్యవేక్షిస్తానని తాగునీరు, శుభ్రమైన టాయిలెట్లు, నాణ్యమైన ఆహారం, విద్యుత్ సదుపాయం, భద్రతా చర్యలు... వీటన్నింటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. అన్ని వసతి గృహాల్లో ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఈ సమయంలో స్పెషల్ ఆఫీసర్లు తనిఖీలు జరపాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అవసరమైనన్ని డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణ మెరుగైతే అక్కడి సామర్థ్యం పెరిగి మరింత మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. సమావేశంలో మండలాల వారీగా స్పెషల్ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ - రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి.

**రహదారి ప్రమాదాలు ట్రాఫిక్ మరియు రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**







కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపిఎస్ మార్గదర్శకత్వంలో మరియు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు శనివారం నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా విద్యార్థి దశ నుండే రహదారి ప్రమాదాలపై, ట్రాఫిక్ మరియు రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్న సంకల్పంతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం నందు గల న్యూక్లియస్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

**పోలీసు వారి ముఖ్య సూచనలు.**

మైనర్లకు వాహనాలు వద్దు.

18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపరాదు. నిబంధన ఉల్లంఘిస్తే తల్లిదండ్రులు/సంరక్షకులపై చట్టపరమైన చర్యలు తప్పవు.

హెల్మెట్ %c% సీట్ బెల్ట్ తప్పనిసరి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనివార్యం. ఇది ప్రాణాలను కాపాడే భద్రతా కవచం.

వేగం %c% లోడ్ నియంత్రణ: వేగం కన్నా ప్రాణం మిన్న అనే సూత్రాన్ని ఎప్పుడూ మరువరాదు. మరియు వాహనాల పరిమితికి మించి వస్తువులను ప్రయాణికులను రవాణా చేయరాదు .

డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదు.

మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు.

వాహనాలు నడుపు సందర్భంలో సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

త్రిబుల్ రైడింగ్ చేయరాదు.

మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు త్రిబుల్ రైడింగ్ చేయడం వలన వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా విద్యార్థులే కాక నంద్యాల జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు.

జీవితం మీద – రక్షణ మీ చేతుల్లోనే అనే విషయాన్ని ఎల్లప్పుడూ మరవరాదని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**



జిల్లాలో 2025 జనవరి నుండి అక్టోబర్ వరకు 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశాం.

మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం వలన తెలిసి తెలియని డ్రైవింగ్ తో చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు.

కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని, ట్రాఫిక్ నిబంధనలు , రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు, వాహనాల యజమానులకు సూచించారు.

ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటన్నారు.

మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో పలు ప్రదేశాలలో, పాఠశాలల్లో , కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థి దశ నుంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలని , ప్రజలందరూ జిల్లా పోలీసులకు సహకరించాలన్నారు.



2025 జనవరి నుండి అక్టోబర్ వరకు 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వ హించి వదిలి వేయడం జరుగుతుందన్నారు.

రెండవ సారి నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లైతే ఆ వాహన యజమానులు లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు , వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హెచ్చరించారు





# జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## డిఇఓ కి ఉపాధ్యాయులు వినతి ,,,,

**నందవరం పల్లె వెలుగు నవంబర్ 15**

జిల్లాలోని ఉపాధ్యాయులు ట్రాన్సఫర్స్ నందు బదిలీకాబడి రిలీవర్ లేక ఆగిపోయిన ఉపాధ్యాయలను వెంటనే రిలీవ్ చేయాలనీ జిల్లా విద్యాధికారి శ్రీ సామెల్ పాల్ గారికి UTF పక్షాన UTF రాష్ట్ర కౌన్సిలర్ జె. ఎల్లప్ప, UTF జిల్లా కౌన్సిలర్ ఎ. దేవపాల్ వినతి పత్రం ఇచ్చారు. అలాగే మెగా DSC - నందు ఎంపికైనా ఉపాధ్యాయులు రిలీవింగ్ సమస్యలతో ఉన్నారని వాటిని కూడా సత్వరమే పరిష్కరించాలని కోరడం జరిగింది.వారు గతంలో వార్డ్ సచివాలయంలో, గ్రామ సచివాలయలో వివిధ హెూదాలలో పని చేసారని వారు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 03.10.2025 న వారు ఉపాధ్యాయ వృత్తి లోకి ప్రవేశించారు, ఆ విదంగానే ప్రభుత్వం కూడా అపోయింట్మెంట్ ఆర్డర్స్ కూడా ఇచ్చారని, వాటిని పరిగణలోకి తీసుకోకుండా కొంతమంది అధికారులు గతంలో సచివాలయాలయాలో పని చేసిన వారిని 03.10.2025 రిలీవింగ్ చేయకుండా 10.10.2025 న రిలీవింగ్ చేసారని, తద్వారా వారు సర్వీస్ ను, సీనియారిటీ ని కోల్పోతారని వారికీ 02.10.205 రిలీవింగ్ వచ్చేలా సమస్యను పరిష్కరించాలని కోరడమైనది. అలాగే జిల్లాలో 6 నెలల కాలంలో పదవి విరమణ చేయబోతున్న ఉపాధ్యాయుల జాబితా ఇంతవరకు రిలీజ్ చేయలేదని, తద్వారా డిసెంబర్, జనవరీ నెలలో రిటైర్డ్ కాబోతున్న ఉపాధ్యాయులు ఇంతవరకు సర్వీస్ పెన్షన్ ప్రపోసల్స్, గ్రాట్యుటీ ప్రపోసల్స్ పెట్టుకోలేకపోతున్నారని, వారు ఆర్థికంగా నష్టపోతారని వీలైనంత త్వరగా రిటైర్మెంట్



జాబితాను విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో UTF నాయకులు నరసన్న, మద్దయ్య, రాజశేఖర్, పరమేష్, వీరుపాక్షి, రాజేష్, సూరజ్, ఉమాపతి, ధర్మన్న తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడులో తీవ్ర విషాదం: కొడుకు మరణించిన 20 రోజులకే గుండెపోటుతో తండ్రి మృతి

**సిరివెళ్ల(పల్లెవెలుగు)**



సిరివెళ్ల మండలం పరిధిలోని కోటపాడు గ్రామంలో తండ్రీకొడుకుల మరణంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామానికి చెందిన మల్లెల సుబ్బరాయుడు (వయసు 37 సంవత్సరాలు) 20 రోజుల కిందట మరణించగా, ఆ దుఃఖం నుంచి కోలుకోకముందే కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఆయన తండ్రి మల్లెల పెద్ద సుబ్బా రాయుడు (60) గుండెపోటుతో మరణించారు. మల్లెల పెద్ద సుబ్బా రాయుడు కొడుకు (మృతుడు సుబ్బా రాయుడు) మరియు ఒక కూతురు సంతానం కాగా, మరణించిన కొడుకు సుబ్బా రాయుడుకు భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆ ముగ్గురు ఆడపిల్లల దుస్థితిని చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కోటపాడు గ్రామ మాజీ సర్పంచ్ శకుంతలమ్మ మరియు కోటపాడు బూత్ ఇంచార్జ్ సుబ్బారావు సంతాపం తెలియజేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం.

**సిరివెళ్ల పల్లెవెలుగు**



నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిలో అభయారణ్యంలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామికి కార్తీక శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. ఉదయాన్నే స్వామివారికి పూలాభిషేకం, తీర్థాభిషేకం, కుంకుమార్చన అభిషేకాలు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం,,,,,,

### 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి కపట్రాల సలీం ,,,,,,

**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు నవంబర్ 15**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మరియు పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కె. చెన్నకేశవరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని 25వ వార్డులో 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి మరియు కపట్రాల సలీం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి మరియు కపట్రాల గౌస్ మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఉచిత వైద్య విద్య, ఉచిత వైద్యం అందించాలనే ఆలోచనతో ఆయన ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకువచ్చారు. వీటిలో ఐదు ఇప్పటికే ప్రారంభమై ప్రజలకు సేవలందిస్తున్నాయి.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం.

**రుద్రవరం. పల్లె వెలుగు :**



పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యము లభిస్తుందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు.

శనివారం, 'స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుండి అమ్మవారిశాల కూడలి వరకు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు తదితరులు ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో పలు నినాదాలు చేశారు. అమ్మవారిశాల కూడలి వద్ద మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రజల భాగస్వామ్యంతో దీనిని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలని, రోడ్లపై వేయవద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. అలాగే, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖరయ్య, పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్, ఐకేపీ (వెలుగు) సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## న్యాయవాదుల హక్కుల కోసం AILU పోరాటం

### రాష్ట్ర అధ్యక్షుడు కె. కుమార్,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు**

**నవంబర్ 15**






న్యాయవాదుల హక్కులకోసం దేశ వ్యాప్తంగా పోరాటం చేసే సంఘం ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐ లు)అని రాష్ట్ర అధ్యక్షుడు కె.కుమార్ జిల్లా అధ్యక్షుడు ఎస్.లక్ష్మణ్ లు తెలిపారు. సంఘం ఎమ్మిగనూరు కమిటి ఏర్పాటు సందర్భంగా స్థానిక ఎన్ జి ఓస్ కార్యాలయం లో న్యాయవాదులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి నిర్వహణ లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.న్యాయవాదులపై ఇటీవల దాడులు పెరిగాయన్నారు.న్యాయవాదుల రక్షణ కోసం మన రాష్ట్రంలో కూడా చట్టం తీసుకొని రావాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం గా డిమాండ్ చేస్తున్నామన్నారు.మన సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులకు వృత్తి నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు అడ్డాకుల తిమ్మప్ప, పి.రషీదుల్లా,ఎన్. చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటి ఎన్నిక**

గౌరవ అధ్యక్షులుగా ఎన్.చార్లెస్,అధ్యక్షులు గా పి.రషీదుల్లా, ప్రధాన కార్యదర్శిగా అడ్డాకుల తిమ్మప్ప,ఉపాధ్యక్షులుగా ఎస్.అనిల్,డి.రామ మూర్తి,జి.మల్లికార్జున, పి.అజారుద్దీన్ సహాయ కార్యదర్శులుగా ఎ.జయచంద్ర, ఇర్షాద్ అహమ్మద్, వై. మధు, కె. నభి రసూల్ కోశాధికారి గా పి. దస్తగిరి భాష కమిటి సభ్యులుగా తావాబ్,చెన్నయ్య, దిల్షాద్, కృష్ణ, అష్రఫ్,రామన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు.

**రుద్రవరం.పల్లె వెలుగు :**





కార్తీక మాస బహుళ ఏకాదశి శనివారం రోజు మండలంలోని కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ గోదా సమేత వాసాపుర వెంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు మహా త్రిపుర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామి దేవస్థానం లో శనివారం ఉదయం 5 గంటలకు శ్రీ మానస లింగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకము అనంతరం ఉదయం 8 గంటలకు శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి మండపం లో భక్తుల చేత గోవింద నామస్మరణ మరియు కుంకుమార్చన కార్యక్రమం అనంతరం దేవాలయ ప్రాంగణంలో పుట్టమన్ను తోటి సహస్ర లింగాలు తయారుచేసి వాటితోటి శివలింగం ఏర్పాటు చేసి అక్కడ పంచామృతములతో మరియు రుద్రాభిషేకములతోటి అభిషేకం జరిపించి అనంతరం ఆ సహస్ర లింగాలకు బిల్వ దళాలతోటి పూజా కార్యక్రమములు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అల్పాహారము భోజన వసతి కల్పించారు.

## అడవి జంతువులను చంపిన కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్.

**రుద్రవరం.పల్లె వెలుగు:**



అహెూబిలం అటవి ప్రాంతము సమీపంలో అడవి జంతువుల కు కరెంటు పెట్టి చంపిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అహెూబిలం గ్రామానికి చెందిన నలుగురు ముద్దాయిలలో ఇద్దరు పట్టు పడగా వారి వద్ద నుంచి జంతు కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు అయిన నాగేశ్వర రెడ్డి , .ఓబులేసు లను కోర్టు లో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. ఇందులో అడవి జంతువును చంపిన వ్యక్తులతో పాటు వారి వద్ద నుండి 6 మచ్చు కత్తులు, అడవి పంది కళేబరం స్వాధీనం చేసుకొన్నట్లు పేర్కొన్నారు ,స్వాధీనం చేసుకున్న కలేబరం పశుసంవర్ధక శాఖ అధికారి మనోరంజన్ ప్రతాప్ చే పోస్టుమార్టం నిర్వహించి సమాచారాన్ని ఉన్నత అధికారులకి తెలియజేసి వారి ఆదేశాల మేరకు దహనం చేసినట్లు ఆయన తెలిపారు. పారిపోయిన ముద్దాయిలు ను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. దాడుల్లో శిక్షణా ఆఫీసర్ లు మక్తర్ బాషా, ఆర్ ఇ రాణెమ్మ , ఎన్. శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణ , ఎఫ్ బి వో లు నాగ హుసేనయ్య, జేమ్స్ పాల్ వున్నారు.

## 19న పీఎం కిసాన్ నిధులు

### పీఎం కిసాన్ నిధులు పెంచాలి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్15 (పల్లె వెలుగు) :**



దేశవ్యాప్తంగా రైతన్నల కోసం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) యోజన పథకం 21వ వాయిదా సొమ్ము ఈ నెల 19న రైతన్నల బ్యాంకు ఖాతాలకు జమ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తుంది. ఈ సొమ్మును ప్రధాని మోదీ విడుదల చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఒక ప్రకటన జారీ చేశారు. అయినప్పటికీ ఈ నిధులు రైతుల పెట్టుబడులకు ఏ మాత్రం సరిపోవడంలేదని తక్షణమే కేంద్ర ప్రభుత్వం 6000 నుంచి 15 వేలకు పిఎం కిసాన్ నిధులను పెంచాలని పెరుగుతున్న పెట్టుబడులు కూలీల ఖర్చులు తట్టుకోలేక ఇటీవల భారీ వర్షాల వల్ల రాష్ట్రంలో పంటలు దెబ్బతిన్నా కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవడంలో ఘోరంగా విఫలం అయ్యాయని విమర్శలు వస్తున్నాయి. పేరుకు మాత్రం దేశానికి రైతు వెన్నెముక కానీ రైతు నడ్డి విడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకం తో పాటు పీఎం కిసాన్ నిధులను కూడా పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా రైతుల డిమాండ్ చేస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు 20 విడతలుగా రైతులకు పిఎం కిసాన్ డబ్బులను విడుదల చేసిన నేపథ్యంలో 21వ విడత రైతుల పెట్టుబడులకు అవసరాలకు అనుకూలంగా సకాలంలో ఖరీఫ్ సీజన్ యాసంగి సీజన్ సమయంలో ఇవ్వాలని రాష్ట్రంలో రైతు భరోసా కూడా రైతు పెట్టుబడుల కోసం సకాలంలో సీజన్ లో చెల్లించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. మొక్కుబడిగా కాకుండా ఒక లక్ష్యంతో ఈ పథకాలను రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టాలని రైతు సంఘాల నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు. పీఎం కిసాన్ పథకం క్రింద అర్హులైన అన్నదాతలకు సంవత్సరానికి రూ.6,000 మూడు విడతల్లో అందజేస్తున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా రైతు భరోసా పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు 7500 చెల్లించాలని అతివృష్టి అనారుష్టి వల్ల దెబ్బతిన్న పంటలకు వెంటనే పంట నష్టపరిహారం కూడా చెల్లించాలని రైతుల కోరుతున్నారు.

## స్వేచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**నందవరం పల్లె వెలుగు నవంబర్ 15**






జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి నెల మూడో శనివారం నందవరం మండలం ఇబ్రహీంపురం గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రత సామాజిక పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది మొదటగా విద్యార్థుల చేత ప్రజల చేత చేతుల శుభ్రపరిచి మొక్కలు నాటించి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడమైనది వ్యక్తిగత ఆరోగ్యం పట్ల మరియు సమాజ ఆరోగ్యం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఆచరించి ఆరోగ్యంగా ఉండాలని తద్వారా ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రజలకు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శంకరమ్మ గణేష్ నరసింహులు, ప్రకాష్ రెడ్డి,ఆర్డబ్ల్యుసి %రాజు% బాలకృష్ణ,మండల ఆర్ ఐ రవీంద్రారెడ్డి,వెలుగు ఏపీఎం రాఘవేంద్ర,ఉపాధి హామీ పథకం ఏపీవో శ్రీనివాసులు,ఎంఆర్సి విక్రమ్,జిల్లా పరిషత్ హై స్కూలు ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సయ్యద్ ఫిరోజ్ (గాంధీ) పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల టిడిపి 8 వ వార్డు నాయకులు, ఎన్ఎండి ఫ్యామిలీ అభిమాని సయ్యద్ ఫిరోజ్ (గాంధీ) పుట్టినరోజు వేడుకలు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు . అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో సయ్యద్ ఫిరోజ్ (గాంధీ) పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం






**నంద్యాల . నవంబరు 15 . (పల్లె వెలుగు ):**నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో డిస్టిక్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రజియా సుల్తానా ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవి లత పర్యవేక్షణలో ఆర్టీసీ సిబ్బంది మరియు ఎస్ వి అర్ ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం బస్టాండులో మానవహారంగా ఏర్పడి వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నించాలని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు తమ వంతు కృషి చేయాలని డిపో మేనేజర్ నంద్యాల వారు ప్రమాణం చేయించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్




ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంత చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.

## రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్నా...



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్-ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్‌డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి.తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా.ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించబడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ-టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో "ఆస్క్ మీ ఎనీథింగ్" సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ముఖ్యంగా దర్శకుడు రాజమౌళి గారితో పనిచేయడం తన కెరీర్‌లో ఒక గొప్ప అనుభవమని చెప్పిన ఆమె, ఆయన సహకారంతో తాను తెలుగు భాషను చాలా క్లియర్‌గా మాట్లాడగలుగుతున్నానని ఆనందం వ్యక్తం చేసింది.తెలుగు తన మాతృభాష కాకపోయినా, తన డైలాగ్స్ తానే చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నానని, రాజమౌళి గారి పర్యవేక్షణలో తాను చాలా నేర్చుకుంటున్నానని ప్రియాంక తెలిపారు. ఆమె మాటల్లో, "రాజమౌళి సర్ ఒక విజనరీ. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన మాటకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన అనుమతి లేకుండా ఎవరూ సినిమాలోని ఒక్క సీన్ గురించీ బయటకు చెప్పరు," అని చెప్పింది. అయితే, గతంలో ప్రభాస్ %-% రానా లాంటి హీరోలు బాహుబలి సెట్లో, అలాగే ఎన్టీఆర్ %-% రామ్ చరణ్ లాంటి స్టార్స్ ఆర్ఆర్ఆర్ షూటింగ్ సమయంలో కూడా ఒక్క విషయం బయటకు వెల్లడించలేదు. కానీ ఈసారి మాత్రం, ఎస్-ఎస్ఎంబీ 29 విషయంలో గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా కొన్ని రహస్య విషయాలను బయటపెడుతుండటంతో ఫ్యాన్స్‌లో భారీ కుతూహలాన్ని రేకెత్తిస్తోంది.



# 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం





రాజమౌళి, మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న S S M B29 మూవీ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై ప్రపంచ వ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్ కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినం దిస్తు న్నారు. కార్తికేయ కూడా "ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్" అంటూ స్పందించాడు. టాలీవుడ్ మాత్రమే కాదు%ౌ% ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి%-%మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న %బూవీదీ%29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది.ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో ఉండే సునీల్ ఆవుల అనే మహేశ్ అభిమాని ఏకంగా 6817 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ చేరుకున్నాడు. 12 గంటల సుదీర్ఘ విమాన ప్రయాణం తర్వాత రామోజీ ఫిల్మ్ సిటీకి వచ్చిన సునీల్ తన ప్రయాణాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లను జతచేసాడు. గ్లోబల్ ఫ్యాన్ డెడికేషన్‌ను ఈ ఘటన నిరూపిస్తోంది. సునీల్ చేసిన ఈ ప్రయాణం చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కుమారుడు కార్తికేయ కూడా దీనికి స్పందిస్తూ "ఒక్క తెలుగోడు మాత్రమే అర్థం చేసుకునే అసలైన ఎమోషన్%ౌ% ఆకాశం కూడా హద్దు కాదు" అంటూ ట్వీట్ చేశాడు. తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఒక అభిమాని ఇలా విదేశం నుంచి స్పెషల్‌గా రావడం చాలా అరుదైన సంఘటనగా నెటిజన్లు భావిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఓ అభిమాని ఇలా ఖండాంతరాలు దాటి రావడం మొట్టమొదటి సారని, రాజమౌళి సినిమాలకి మాత్రమే లాంటి అరుదైన సంఘటనలు జరుగుతాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై అంచనాలు పీక్‌కి చేరాయి. మహేశ్‌బాబు లుక్ ఎలా ఉంటుందో? టైటిల్ ఏంటో?, రాజమౌళి ఏ స్థాయి విజువల్స్ చూపించబోతున్నాడో? అన్నదానికి సమాధానాలు మరికొన్ని గంటల్లోనే బయటకు రానున్నాయి. ఈ ఈవెంట్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. టైటిల్, మహేశ్ ఫస్ట్ లుక్ రివీల్ చేసిన తర్వాత ఆ వీడియోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తామని రాజమౌళి తాజాగా ట్వీట్ చేయడం సినీ ప్రియుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది.



## రవీంద్ర జడేజా అరుదైన ఘనత..



భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. 4000 పరుగులు, 300 వికెట్లు సాధించిన దిగ్గజాల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో ఈ ఘనతను సాధించాడు. తన ఇన్నింగ్స్‌లో 10వ పరుగు పూర్తి చేసిన జడేజా, టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో 4000 పరుగులు, 300కు పైగా వికెట్లు తీసిన నాలుగో ఆటగాడిగా జడేజా నిలిచాడు. ఇంతకు ముందు ఈ జాబితాలో దిగ్గజాలు ఇయాన్ బోథమ్, కపిల్ దేవ్, డానియల్ వెటోరి మాత్రమే ఉన్నారు. కేవలం 87 టెస్టుల్లోనే జడేజా ఈ ఘనత సాధించడం విశేషం. అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న ఆటగాళ్ల జాబితాలో ఇయాన్ బోథమ్ (72 టెస్టులు) తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. జడేజా తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు 6 సెంచరీలు, 27 అర్ధ సెంచరీలతో పాటు 331 వికెట్లు పడగొట్టాడు. ఇదే మ్యాచ్‌లో మరో ఇద్దరు భారత ఆటగాళ్లు కూడా కీలక మైలురాళ్లు అందుకున్నారు. కేఎల్ రాహుల్ టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటి, ఈ ఘనత సాధించిన 18వ భారత బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఓ అద్భుతమైన రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు (91) బాదిన భారత ఆటగాడిగా వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరాడు.

## టెస్టుల్లో పంత్ సరికొత్త చరిత్ర..



టీమిండియా వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును పంత్ అధిగమించాడు. దక్షిణాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన పంత్, ఈ ఫార్మాట్‌లో 92వ సిక్సర్‌ను నమోదు చేశాడు. దీంతో 91 సిక్సర్లతో ఉన్న సెహ్వాగ్ రికార్డు బద్దలైంది. ఇదే మ్యాచ్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంతో మైదానాన్ని వీడాడు. కేవలం మూడు బంతులు ఆడిన తర్వాత మెడ నొప్పితో ఇబ్బంది పడటంతో అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.

## 10 ఫ్రాంచైజీల రిటెన్షన్ లిస్టు విడుదల



ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలం నేపథ్యంలో 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాయి. ఈ వివరాలను అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్ వేదికగా వెల్లడించారు. పది జట్లు తమకు అవసరమైన ఆటగాళ్లను రిటైన్ చేసుకొని భారంగా మారిన ప్లేయర్లను వేలంలోకి వదిలేసాయి.అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది. అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com